19/11/56

GOLKONDAPATHIKA
Hyderabad . Dn.

సంపుటి 9 ... సంచిక 278
పేజీలు 6 ... వెల 0-1-6
హైదరాబాద్ ... ఆదివారం
18 — 11 — 1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 Reg H 45.

గోలకొండపత్రిక

సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

కుష్ఠు & బొల్లి

మా ఔషధములు ఇండియాలోనేగాక సింహళము, బర్మా, టాంగనీక (ఆఫ్రికా) మారిషస్ తదితర దేశములందు ప్రఖ్యాతి గాంచినవి. వేలాది రోగుల నుద్ధరించిన దేశీయ మొదటి కంపెనీ సలహా, కేట్లాగు ఉచితము.

రెడ్డి ఆండ్ కో; (రిజిస్టర్డు) స్థాపితము: 1920
బ్రాంచి ఆఫీసు 3560 కింగ్స్‌వే సికింద్రాబాదు.
H. O. గోకులపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

యుద్ధనిరోధం, నిరాయుధీకరణకు సోవియట్ కొత్తప్రతిపాదన

అమెరికా, సోవియట్, ఫ్రాన్సు, బ్రిటన్, ఇండియా ప్రభుత్వాధినేతల సమావేశం జరగాలని సూచన

మాస్కో, నవం 17

యుద్ధాన్ని నిరోధించి, ఆయుధోత్పత్తి పోటీని అంతం చేయడానికిగాను అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియట్ యూనియన్, ఇండియా ప్రభుత్వాధినేతల సమావేశము జరగాలని నేడు సోవియట్ ప్రభుత్వం ప్రతిపాదించింది.

ఈ సమావేశం 'నాటో', వార్సా ప్యాక్టు సభ్యదేశాల ప్రభుత్వాధినేతల నిస్పృహ సమావేశానికి దోహదం కలిగిస్తుందని సోవియట్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది. యే కూటమికీ చెందని ఇండియా, సైనా, యుగోస్లావియా, ఇండోనీషియా, బర్మాదేశాలు కూడ అందు పాల్గొనాలని సోవియట్ యూనియన్ వాంఛిస్తున్నది.

రెండేళ్లలో అమలుజరిగే 7అంశాల నిరాయుధీకరణ ప్రతిపాదనను సోవియటు యూనియన్ చేసింది. 'నాటో', వార్సా ప్యాక్టుదేశాలమధ్య దురాక్రమణ నిషేధ ఒప్పందం జరగాలని కూడ సోవియటు ప్రభుత్వం ప్రతిపాదించింది.

'నాటో' వార్సా ప్యాక్టు దేశాల సైన్యం నిలబడిన ప్రాంతాల్లో మానవర్వే కార్యక్రమంపై ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ చేసిన సూచనను సోవియటు ప్రభుత్వం ఆమోదించినట్లు అధికారికంగా ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ తొలి కార్యక్రమం నిర్వహించబడిన తరువాత మొత్తం సాయుధ దళం, అన్ని రకాల ఆయుధాలను నిషేధించడానికి సోవియట్ యూనియన్ ప్రతిపాదిస్తుంది. అంతర్జాతీయ భద్రత, సరిహద్దుల రక్షణకు రెండో పోలీసుదళం అవసరమో అంతే ప్రతి దేశంలోనూ ఉండాలనే ఆశయంతో ఆ ప్రతిపాదన చేయబడుతున్నది.

సోవియటు ప్రధాని బుల్గానిన్ అమెరికా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్, ఫ్రెంచి ప్రధాని మోలెట్, భారతప్రధానినెహ్రూ, చైనాప్రధాని చౌఎన్‌లైలకు ప్రత్యేక లేఖలతో కూడిన పంపిన మెమోరాండములో సోవియటు నిరాయుధీకరణ ప్రతిపాదన లున్నవి.

ఈ మెమోరాండం లిఖితప్రతులు నేడు మాస్కోలోని ఆయా దేశాల రాయబారులకు అందజేయబడినవి. నిరాయుధీకరణ కార్యక్రమం సోవియటు నిరాయుధీకరణ కార్యక్రమంలో ఈ క్రింది 7 అంశాలూ ఉన్నవి:

1-వచ్చే రెండేండ్లలో సోవియట్ రష్యా, అమెరికా, చైనాలు పదిలక్షలు లేక 15 లక్షలకు సాయుధసైన్యాన్ని తగ్గించారు- బ్రిటన్, ఫ్రాన్సు సాయుధసైన్యం 650,000కు, మిగిలిన దేశాలసైన్యం 150,000 నుండి 200,000 కు తగ్గించబడాలి.

అందుమొదటి సంవత్సరమేరష్యా, అమెరికా, చైనాల సాయుధదళం 25 లక్షలకు, ఫ్రాన్సు, బ్రిటన్‌లదళం 750,000 కు తగ్గించబడాలని సోవియట్ రష్యా సూచించినది.

2- ఇదే సమయంలో అణుఆయుధాల్ని నిషేధించి, వాటి ఉత్పత్తిని ఆపుచేసి, అణుప్రయోగాల్ని వెంటనే రష్యా నిలిపివేస్తుంది.

3- జర్మనీ సరిహద్దులోని సోవియట్, బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికా సైన్యాలను 1957లో మూడోవంతుకు తగ్గించాలి.

4. 'నాటో' సభ్యత్వ దేశాలలో గల అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు సైన్యాలను, వార్సాప్యాక్టుదేశాలలోని రష్యాసైన్యాలను తగ్గించాలి.

5- విదేశాలలోగల అన్ని మిలటరీ స్థావరాల్ని రెండేళ్ళలో రద్దు చేయాలి.

6- సైనికబలం, ఆయుధాల్ని తగ్గించడానికి అనుగుణంగా మిలటరీ ఖర్చుల్ని తగ్గించాలి.

7. లోగడి ఒప్పందాలన్నిటినీ సక్రమంగా అమలు జరపాలి.

11 పేజీలవరకుగల అధికారప్రకటనలో ఈజిప్టు పరిస్థితి, హంగరీ సంఘటనల దృష్ట్యా అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షిస్తూ మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలలో బ్రిటిష్, ఫ్రెంచిదళాల ఉనికి వలన బాగ్దాదులో సోవియట్‌రష్యాకు అనుకూలంగా సైన్యం బ్యాలన్సులో ఉన్నదని పేర్కొనబడింది- అణు బాంబుల అవసరం లేకుండానే రష్యాసైన్యం బరోపానంతటిని ఆక్రమించుకొనే స్థితిలోఉన్నా అలా చేయలేదని ప్రకటన పేర్కొన్నది.

గమనిక

కార్తిక పౌర్ణమి కారణంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదు.
గో. ప. సే.

ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలు

కౌలుదార్ల ఇబ్బందుల వివరిస్తూ రైతుసంఘ ప్రతినిధి వర్గంచే విజ్ఞాపన పత్ర సమర్పణ

హైదరాబాదు, నవం 17

నేడు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘంతరఫున మంత్రి కళా వెంకటరావుగారిని త్రియతులు, పెండ్యాల రాఘవరావు ఎం.పి-పై-వి- కృష్ణారావు, కొండూరి సుబ్బారావు ఎం-పి-గారలు కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లో కౌలుదార్ల ఇబ్బందులవివరిస్తూ ఒక మెమొరాండాన్ని సమర్పించారు. వీరు మెమొరాండంలోని విషయాలపై ప్రభుత్వం ఆలోచించి సత్వరచర్యం తీసుకోవాలని కోరారు- మంత్రిగారు భూసంస్కరణల అమలు జరపే కార్యక్రమ రెవెన్యూ మంత్రిగా లేక తమదా ఇంకా లేలేదని అవిషయం తేలిన మీదట అవసరచర్యలు తీసుకొనగలమని యాని హామీనిచ్చారు-

"ఆంధ్ర కౌలుదారీ చట్టం ప్రకారం మూడునెలలయింది- అధ్యక్షుని అనుమతి లభించినూడ రెండు మాసాలయింది- అయినా ఆ చట్టానికి సంబంధించినరూల్సును ప్రభుత్వం యింకనరకు ప్రకటించలేదు- ఇందువల్ల కౌలుదార్లకు అనేక చిక్కులు కలుగుతున్నాయి- చట్టం వల్ల కౌలుదారుకు రావలసిన రక్షణ రావడంలేదు- ఆంధ్ర ప్రాంతంలో ముఖ్యంగా డెల్టాప్రాంతములో కౌలు రేటు పండినపంటలో 3/4 వరకూ వున్నవిషయం అందరికీ తెలిసినదే- చట్టంలో గరిష్ఠ కౌలు రేటు పండిన పంటలో సూడికి 50 వంతులుగా నిర్ణయించబడింది- దానికి లోబడి తహశీలుదారు న్యాయమైన కౌలు రేటును నిర్ణయించవలసివుంది-" అని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రతినిధి వర్గం భూసంస్కరణలమంత్రి కళావెంకటరావుగారికి సమర్పించుకొన్న మెమొరాండంలో పేర్కొనబడినది- అందు ఇంకా ఈవిధంగా కలదు:-

కౌలుదారీచట్టం సెక్షన్ 6 ప్రకారం న్యాయమైన కౌలురేటు నిర్ణయించవలసిందిగా తహశీలుదారుకు కౌలుదార్లు పలు ప్రాంతాలలో మామూలు స్టాంపుపై పిటీషన్లు పెట్టుకున్నారు- కాని రూల్సు రాకపోవడం తహశీలుదార్లు యీ పిటీషన్లను స్వీకరించడానికే నిరాకరిస్తున్నారు- యీ వివాది అధికవర్షాల వల్ల, వరదలవల్ల అనేకప్రాంతాలలో పంటలు పాడైపోయిన సంగతి మీకు తెలియనిదికాదు- కౌలుదార్ల చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం కమిషనరు కౌలుదార్లు తహశీలుదారుకు పిటీషన్లు పెట్టుకున్నారు- కాని వీటిని కూడ తహశీలుదార్లు తీసుకో నిరాకరిస్తున్నారు- పరిపైర్లు కోతకు వచ్చాయి- రవంగి, బహంగిలాంటి పిడత పైర్లను ఇప్పటికే కోయడం జరిగింది. చట్టంప్రకారం పైరు కోయడానికి 15రోజులు ముందుగా పిటీషను పెట్టుకుంటేనే తహశీలుదారు వచ్చి విచారించి రెమిషనుకు ఆర్డరు వేస్తాడు- పిటీషన్లను తీసుకో నిరాకరిస్తున్నందున యీవివాది పైర్లు నష్టపడిన భూములలో విత్తుకొలుదారుకు చట్టంవల్ల రావలసిన రెమిషన్ రాకుండాపోతుంది-

కౌలుదార్ల భూములను వేస్తున్నట్టుగా వివాధాలులేవు- మూడేళ్లనుండి యిచ్చిన కౌలుపట్టాలకుకూడ చట్టం వర్తిస్తుందని చట్టంలో స్పష్టంగా చెప్పబడింది- అర్డినెన్సు వచ్చిన తరువాత ఇప్పటికే అనేకమంది కౌలుదార్లను తొలగించివేయడం జరిగింది- మిగిలినవాళ్లనుకూడ యీ పనిలో తొలగించడానికి భూస్వాములంతా చూస్తున్నారుఅందువల్లవివేయిభూములను ఏకౌలుదారు చేస్తున్నదీ ప్రభుత్వం రికార్డులను కొనుగోలు చేయడానికి తయారుచేయించాలనికోరుతున్నాం- లేనంతట యీనాడున్న కౌలుదార్లలోకూడ అత్యధికభాగం తొలగించబడుతారు.

యీచట్టం ప్రకారం తహశీలుదార్లు న్యాయమైన మొత్తాన్ని నిర్ణయించాలి- ముత్తారిమిషను వ్యవహారాలు విచారించి నిర్ణయించాలి- ఇప్పటికున్న పనులతో యీ అదనపు పనిని తహసీలుదార్లు చేయడం సాధ్యంకాదు- అందువల్ల యీపనిని చూడడానికి కౌలుదార్లు ఎక్కువగానున్న కాలూకాలలో నయినా ప్రత్యేకతహసీలుదార్లను నియమించాలని కోరుతున్నాం-ఆంధ్రకౌలులుదార్లచట్టంలోని కొన్నిపాటీ పనుపాయాలైనా యీనాడున్న కౌలులుదార్లకు కలిగించడానికిగాను ప్రభుత్వం యీ క్రింది సూచనలను వెంటనే అమలుజరచాలని కోరుతున్నాం-

యీ చట్టానికి సంబంధించిన రూల్సును వెంటనే ప్రకటించాలి. కౌలుదార్లు తహశీలుదార్లకు పెట్టుకుంటున్న పిటీషన్లనుస్వీకరించాలని ఉత్తర్వులివ్వాలి- ఇంతకుముందే పెట్టుకున్న వాటిని ఆరోజులవారీగా రికార్డు చేయించాలి. కౌలుదార్లు అర్డినెన్సు, యీచట్టంవచ్చిన తర్వాత తొలగించబడిన కౌలుదార్ల విషయం విచారించి వారికి ఆ భూములు తిరిగి యిప్పించాలి. ఏ భూమిని ఏ కౌలుదారు సాగుచేస్తున్నదీ ప్రభుత్వం వెంటనే రికార్డు తయారు చేయాలి. కౌలుదార్లు ఎక్కువగానున్న కాలూకాలలో న్యాయమైన ముత్తారికాలను నిర్ణయించడానికిగాను ప్రత్యేక తహశీలుదార్లను నియమించాలి.

తిరిగి డబుల్స్‌ఫైనల్స్

ఆలిండియా మహమూద్ బేడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంటు

హైదరాబాద్, నవం 17

వెలుగు చాలినంతగా లేనికారణంగా నిన్న హైదరాబాదులో నిలిపివేయబడిన పిల్లయ్య-రాజగోపాల్ టీములదబుల్స్‌ఫైనల్స్ మేచ్ 18 ఉదయం గం 7-30 లకు తిరిగి ఆడించబడును.

ప్రవేశ రుసుములేదు.

సాయంత్రం సింగిల్స్ ఫైనల్స్‌జరుగును.

సర్వసేనానిగా శ్రీ కె.ఎస్.తిమ్మయ్య

శ్రీ నగేశ్ స్థానంలో నియామకం

న్యూఢిల్లీ, నవంబర్ 17

భారత సర్వసేనాని జనరల్ శ్రీ నగేశ్ 1957 మే 15వ తేదీన రిటైరైన పిమ్మట ప్రస్తుత ఈస్టర్న్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ శ్రీ కె.ఎస్. తిమ్మయ్యను సర్వసేనానిగా నియమించడానికి కాబినెట్ ప్రభుత్వం నిర్ణయించినది.

హామర్షెల్డు-నాసర్ చర్చలు

సమితి పోలీసుదళ నిర్వహణ విషయమై

కైరో, నవం 17

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ డాగ్‌హామర్షెల్డు నేడు ఈజిప్టు ప్రెసిడెంటు కర్నల్ నాసర్, విదేశాంగ మంత్రి మహమ్మద్ ఫౌజీలతో మధ్యప్రాచ్యంలో సమితి పోలీసుదళ నిర్వహణ విషయమై చర్చలు జరిపారు.

నిన్న యిక్కడికివచ్చిన హామర్షెల్డు గతరాత్రి రెండు గంటల 45 నిముషాల పాటు జనరల్‌తో చర్చలు జరిపారు. చర్చలఅనంతరం ఆయన విలేఖరులకు వివరాలు చెప్ప నిరాకరించారు. విదేశాంగమంత్రిఫౌజీనికూడ నిన్న కలిశారు.

నేడే యిక్కడినుండి బయలుదేరవలసినహామర్షెల్డు రేపటివరకూ ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నారు. అంతర్జాతీయ పోలీసుదళంపైజనరల్‌తో తాను జరిపిన చర్చల ఫలితాన్ని తాను సమితి ప్రత్యేకకమిటీకి నివేదించడానికి రేపు ఆయన న్యూయార్కుకు బయలుదేరి వెడుతారు.

పోలీసుదళ కమాండర్ జనరల్ బర్న్స్ మంగళవారంనాడు యిక్కడికి వస్తారు.

ఇండియా జట్టు

నేపిల్స్ చేరిక

నేపిల్స్, నవంబర్ 17

ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పోలీసుదళానికి చేర్చబడిన భారత సైన్యపు తొలిజట్టు నేడు నేపిల్స్‌కు దగ్గరగానున్న కపోడిమినోవిమానాశ్రయానికి చేరింది.

ఈదళంలో 50 మంది ఉన్నారు.

ఇండియాసైన్యంచేరడంతోసమితి పోలీసుదళం మొత్తం సంఖ్య 351కి పెరిగింది. అందు 266 గురు జేన్స్, 35 గురు కెనడావారు, 50 మంది భారతీయులు ఉన్నారు.

రెండేండ్లలో అమలుజరగడానికి ఏడుఅంశాల నిరాయుధీకరణ కార్యక్రమం

మాస్కో, నవం 17

ఈ నమావేశం 'నాటో', వార్సా ప్యాక్టు సభ్యదేశాల ప్రభుత్వాధినేతల నిస్పృహ సమావేశానికి దోహదం కలిగిస్తుందని సోవియట్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది. యే కూటమికీ చెందని ఇండియా, చైనా, యుగోస్లావియా, ఇండోనీషియా, బర్మాదేశాలు కూడ అందు పాల్గొనాలని సోవియట్ యూనియన్ వాంఛిస్తున్నది.

రెండేళ్లలో అమలుజరిగే 7అంశాల నిరాయుధీకరణ ప్రతిపాదనను సోవియటు యూనియన్ చేసింది. 'నాటో', వార్సా ప్యాక్టుదేశాలమధ్య దురాక్రమణ నిషేధ ఒప్పందం జరగాలని కూడ సోవియటు ప్రభుత్వం ప్రతిపాదించింది.

'నాటో' వార్సా ప్యాక్టు దేశాల సైన్యం నిలబడిన ప్రాంతాల్లోమానవర్వే కార్యక్రమంపై ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ చేసిన సూచనను సోవియటు ప్రభుత్వం ఆమోదించినట్లు అధికారికంగా ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ తొలికార్యక్రమం నిర్వహించబడిన తరువాత మొత్తం సాయుధదళం, అన్ని రకాల ఆయుధాలను నిషేధించడానికి సోవియట్ యూనియన్ ప్రతిపాదిస్తుంది. అంతర్జాతీయ భద్రత, సరిహద్దుల రక్షణకు రెండో పోలీసుదళం అవసరమో అంతే ప్రతి దేశంలోనూ ఉండాలనే ఆశయంతో ఆ ప్రతిపాదన చేయబడుతున్నది.

సోవియటు ప్రధాని బుల్గానిన్ అమెరికా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్, ఫ్రెంచి ప్రధాని మోలెట్, భారతప్రధానినెహ్రూ, చైనాప్రధాని చౌఎన్‌లైలకు ప్రత్యేక లేఖలతో కూడిన పంపిన మెమోరాండములో సోవియటునిరాయుధీకరణ ప్రతిపాదన లున్నవి.

నేడు మాస్కోలోని ఆయా దేశాల రాయబారులకు అందజేయబడినవి. నిరాయుధీకరణ కార్యక్రమం సోవియటు నిరాయుధీకరణ కార్యక్రమంలో ఈ క్రింది 7 అంశాలూ ఉన్నవి:

1-వచ్చే రెండేండ్లలోసోవియట్ రష్యా, అమెరికా, చైనాలు పదిలక్షలు లేక 15 లక్షలకు సాయుధసైన్యాన్ని తగ్గించారు- బ్రిటన్, ఫ్రాన్సు సాయుధసైన్యం 650,000కు, మిగిలిన దేశాలసైన్యం 150,000 నుండి 200,000 కు తగ్గించబడాలి.

అందుమొదటి సంవత్సరమేరష్యా, అమెరికా, చైనాల సాయుధదళం 25 లక్షలకు, ఫ్రాన్సు, బ్రిటన్‌లదళం 750,000 కు తగ్గించబడాలని సోవియట్ రష్యా సూచించినది.

2- ఇదే సమయంలో అణుఆయుధాల్ని నిషేధించి, వాటి ఉత్పత్తిని ఆపుచేసి, అణుప్రయోగాల్ని వెంటనే రష్యా నిలిపివేస్తుంది.

3- జర్మనీ సరిహద్దులోని సోవియట్, బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికా సైన్యాలను 1957లో మూడోవంతుకు తగ్గించాలి.

4. 'నాటో' సభ్యత్వ దేశాలలో గల అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు సైన్యాలను, వార్సాప్యాక్టుదేశాలలోని రష్యాసైన్యాలను తగ్గించాలి.

5- విదేశాలలోగల అన్ని మిలటరీ స్థావరాల్ని రెండేళ్ళలో రద్దు చేయాలి.

6- సైనికబలం, ఆయుధాల్ని తగ్గించడానికి అనుగుణంగా మిలటరీ ఖర్చుల్ని తగ్గించాలి.

7. లోగడి ఒప్పందాలన్నిటినీ సక్రమంగా అమలు జరపాలి.

11 పేజీలవరకుగల అధికారప్రకటనలో ఈజిప్టు పరిస్థితి, హంగరీ సంఘటనల దృష్ట్యా అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షిస్తూ మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలలో బ్రిటిష్, ఫ్రెంచిదళాల ఉనికి వలన బగ్దాదులో సోవియట్‌రష్యాకు అనుకూలంగా సైన్యం బ్యాలన్సులో ఉన్నదని పేర్కొనబడింది- అణు బాంబుల అవసరం లేకుండానే రష్యాసైన్యం బరోపానంతటిని ఆక్రమించుకొనే స్థితిలోఉన్నా అలా చేయలేదని ప్రకటన పేర్కొన్నది.

దిగుమతుల తగ్గింపు

మధ్యప్రాచ్యపరిస్థితి దృష్ట్యా అవసరం

శ్రీ మురార్జీదేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, నవం 17

మధ్యప్రాచ్యంలోని పరిస్థితి దృష్ట్యా భారతదేశ దిగుమతి వ్యాపారాన్ని తగ్గించడం అవసరంకావచ్చునని కేంద్రవాణిజ్య భారీపరిశ్రమల మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ దిగుమతుల సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఎగుమతుల్ని, దిగుమతుల్ని కాలజాగ్రత్తగా పర్యాటు చేసుకోవాలని ఆయనన్నారు.

బ్రిటిష్ సైన్యపు ఉపసంహరణ

వెంటనే జరుగుతుందని ఈడెన్ ప్రకటన

లండన్, నవంబర్ 17

సూయజ్ కాలువలోని కీలక స్థావాలన్నీ లభించేవరకూ ఈజిప్టులో తమ మిలటరీ దాడి నిరాటంకంగా కొనసాగించాలనే వాదాన్ని కాను అంగీకరించలేనని, ఈజిప్టు, ఇజ్రాయిల్ యుద్ధవిరమణకు అంగీకరించి అంతర్జాతీయ దళాన్ని అమోదించడంతో తమసైనికచర్యల్ని వెంటనే ఉపసంహరించుకోగలమని బ్రిటిష్ ప్రధాని ఆంథోనీ ఈడెన్ నేడిక్కడ అన్నారు

ఫ్రెంచి సైన్యంతో కలసి కాము ఈజిప్టులో గైకొన్నచర్యకు క్షమాపణ కోరవలసిన అవసరం లేదని ఈడెన్ అన్నారు.

మధ్యప్రాచ్యంలోసోవియట్ సైనిక కార్యకలాపాల్ని ప్రస్తావించి బ్రిటన్ ఈ ప్రమాదాన్ని ఎదుర్కోగలదన్నారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, నవం 17

గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది నేడు రాజభవనంలో కేంద్ర ఉపమంత్రి కాఖాముంత్రి శ్రీ కె. సి. రెడ్డి, హైదరాబాద్ అర్బన్ డివిజన్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సర్దార్ మోహన్ సింగ్, డిస్ట్రిక్టు మేనేజర్ శ్రీ కేదార్‌నాథ్ మెహెరా, మేనేజర్ శ్రీ డి. ఎన్. కపూలను కలుసుకొన్నారు.

సికింద్రాబాద్ మేయర్ శ్రీ ముకుందదాస్ పలాని, ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ శ్రీ వి. ఎస్. కృష్ణమూర్తిగవర్నర్‌నుకలిశారు.

నేటి రాత్రి రాజభవనంలో గవర్నర్ విందు ఇస్తున్నారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవి, శ్రీ ఎ. రామేశ్వరరావు, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కళావెంకటరావు, శ్రీ సంజీవయ్య, శ్రీమతి సంజీవయ్య, శ్రీ మెహిదీనవాజ్ జంగ్, శ్రీమతి మెహిదీనవాజ్ జంగ్, శ్రీ జె. వి. నర్సింగరావు, శ్రీ వి. వి. రావు, శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీమతి తిమ్మారెడ్డి, శ్రీ పట్టాభి రామారావు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ మతి బ్రహ్మానందరెడ్డి, శ్రీ మండుముల నర్సింగరావు, శ్రీ పి. పుల్లారెడ్డి, శ్రీ మతి పుల్లారెడ్డి, శ్రీ జహీర్ అహ్మద్, శ్రీమతి అహ్మద్, శ్రీ సులాం హైదర్, రాణి జోగేందర్ పాల్ కన్వర్, శ్రీమతి జె. ఎస్. కపూర్ మేయర్ కాసు ప్రసేనింగ్.

ప్రదేశ్‌కాంగ్రెసు సంఘాల లీనీకరణ సమస్య

ఉభయ పి. సి. సి.లు పరిశీలించవలసి ఉన్నదని శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాదు, నవం 17

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ. ఐ. సి. సి. సమావేశం నుండి తిరిగివచ్చినఅనంతరం ఇక్కడ విలేఖరులతో సంభాషిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీ డిసెంబర్ 19వ తేదీన సమావేశమై ఆంధ్రప్రాంతంనుండి లోకసభకు కాంగ్రెస్‌పక్షం నుండి పోటీ చేయు అభ్యర్థులను నిర్ణయించడం జరుగుతుందని తెలియజేశారు.

ఆంధ్ర - తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాల లీనీకరణ విషయంలో ప్రస్తావిస్తూ శ్రీ రామ, ఆ విషయంపై తుది నిర్ణయం ఆంధ్ర - తెలంగాణా కాంగ్రెస్‌కమిటీలతీసుకుంటాయని వ్యక్తం చేశారు. ఆంధ్రలో ప్రస్తుతం నేమవలిస్టు పార్టీగా వ్యవహరిస్తున్న 20 మంది స్వతంత్ర శాసన సభ్యుల విషయంలో మాట్లాడుతూ, వీరు గత ఎన్నికలకుపూర్వం కాంగ్రెస్‌పార్టీ సభ్యులే, అయినా వీరు కారణాంతరాలవల్ల అధికార కాంగ్రెస్ అభ్యర్థులను వ్యతిరేకిస్తూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసినారు. కనుక వీరిని మరల కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే విషయంలో కొంత జాగ్రత్త చూపబడుతుందనడంలో సందేహంలేదు. అని శ్రీరామ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

డిశంబర్ రెండోవారంలో తొలి సమావేశం

హైదరాబాద్, నవం 17

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తొలి సమావేశం డిశంబర్ రెండోవారంతంలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశంలో పాల్గొనే నిమిత్తం వచ్చేనెల మొదటివారంలో న్యూఢిల్లీ వెళుతారు. అందువలననే అసెంబ్లీ సమావేశం డిశంబర్ రెండో వారానికి మార్చబడవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

రేపు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశమవుతున్నది. ఆ సమావేశములో అసెంబ్లీ తేదీలు నిర్ణయించబడును. కోసల్ కౌన్సిల్, ప్రాంతీయ సంఘ సభ్యులు నిర్ణయించి సరిహద్దు సమస్యల్ని కూడ ఆ సమావేశం పరిశీలిస్తుంది.

గవర్నర్ పేరిన విందుకు ఈ కేంద్రమంత్రులు హాజరైనారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవి, శ్రీ ఎ. రామేశ్వరరావు, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కళావెంకటరావు, శ్రీ సంజీవయ్య, శ్రీమతి సంజీవయ్య, శ్రీ మెహిదీనవాజ్ జంగ్, శ్రీమతి మెహిదీనవాజ్ జంగ్, శ్రీ జె. వి. నర్సింగరావు, శ్రీ వి. వి. రావు, శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీమతి తిమ్మారెడ్డి, శ్రీ పట్టాభి రామారావు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ మతి బ్రహ్మానందరెడ్డి, శ్రీ మండుముల నర్సింగరావు, శ్రీ పి. పుల్లారెడ్డి, శ్రీ మతి పుల్లారెడ్డి, శ్రీ జహీర్ అహ్మద్, శ్రీమతి అహ్మద్, శ్రీ సులాం హైదర్, రాణి జోగేందర్ పాల్ కన్వర్, శ్రీమతి జె. ఎస్. కపూర్ మేయర్ కాసు ప్రసేనింగ్.

లెబనీస్ ప్రధాని రాజీనామా

బీరూట్, నవం 17

లెబనీస్ ప్రధాని సయ్యద్ అబ్దుల్లా ఎల్ యాఫీ నేడు ప్రెసిడెంట్ కమిల్ చమూన్‌కు తన రాజీనామాను అందజేశారు. ఈ రాజీనామా ఆమోదించబడింది.

ఆరోగ్య మంత్రి నవాబ్ మెహిదీనవాజ్ జంగ్ 19వతేదీసాయంత్రం 6గంటలకు కారుపై వరంగల్‌కు సంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల ప్రారంభోత్సవ సందర్భంలో వెళ్ళి తిరునాడు ఉదయం హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

కడపటి వార్తలు

రష్యాలో అణు ప్రయోగం

మాస్కో, నవం 17: సోవియట్ రష్యాలో నేడు అణుప్రయోగం జరిపినట్లు మాస్కో రేడియో ప్రకటించినది.

ఢిల్లీలో పేలుడు

న్యూఢిల్లీ, నవం 17: నేటి రాత్రి కాంబినేటర్ వద్ద ఢిల్లీలో పేలుడు ప్రమాదంలో ఒక కారు కాగా చెడిపోయింది. జామ్ నుండి నగరంలో జరిగిన పేలుడు సంఘటనలలో యిది మొదటిది.

పాకిస్తాన్ సైన్యం పంపబడదట

కరాచీ, నవం 17: ఈజిప్టు మధ్యలజే ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పోలీసుదళంలో పాకిస్తాన్ సైన్యం ఉండదని కరాచీలోనిఈజిప్టు రాయబారి కార్యాలయం ప్రకటించినది.

భండారునాయకే ఆశాభావం

కొలంబో, నవం 17: ఈజిప్టునుండి బ్రిటిష్ ఫ్రెంచి, ఇజ్రాయిల్ దళాలు వెంటనే ఉపసంహరించుకోబడుతాయనే ఆశాభావాన్నిసీలోన్ ప్రధాని శ్రీ భండారునాయకే నేడిక్కడ ప్రకటించారు. అలా జరగకుంటే విషమపరిణామాలు సిద్ధపడగలవని ఆయన హెచ్చరించారు.

రాయబారుల వాకౌట్

మాస్కో, నవం 17: ఈజిప్టుపై దాడిచేసిన బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌ల కాము పోగొట్టుకొన్న స్థానాల్ని తిరిగి పొందడానికి అవకాశం పూనుకొన్నవని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి చేసిన ప్రసంగానికి నిరసనగా నేడుక్రెమ్లిన్‌లోజరిగిన విందునుండి 'నాటో' దేశాల రాయబారులు, మాస్కోలోనిఇజ్రాయిల్ ప్రతినిధి, వాకౌట్ చేశారు.

కాశ్మీర్ రాజ్యాంగం ఆమోదం

శ్రీనగర్, నవం 17: న్యాయం స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాల ప్రాతిపదికపై సోషలిస్టువ్యవస్థా సమాజనిర్మాణానికి దారితీసే కాశ్మీర్ రాజ్యాంగాన్ని నేడు కాశ్మీరురాజ్యాంగసభ ఆమోదించింది. జమ్ము,కాశ్మీరులు భారతదేశ అంతర్భాగమని రాజ్యాంగంలో పేర్కొనబడింది. ఈరాజ్యాంగములో అనుబంధాలు, 158క్లాజులు ఉన్నవి.

'అన్ని పెద్దసమస్యలపై తెలంగాణ శాసనసభ్యామోదం పొందుతాము'

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, నవం 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని పెద్ద సమస్యలను పరిష్కరించు సమయంలో తెలంగాణ శాసనసభ్యుల పూర్ణామోదాన్ని పొందడానికి సాయశక్తులా ప్రయత్నించగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

ప్రాంతీయ సంఘాలకు ఆయా ప్రాంతాలనుండి ఎవరెవరిని నియమించేది ఇంతవరకుకేంద్రప్రభుత్వం నుండి ఎట్టి సమాచారం తెలియరాలేదు- ప్రాంతీయ సంఘంలో తెలంగాణనుండి ఒకమంత్రిని ఆంధ్రనుండి ఇద్దరుమంత్రులను నియమించగలనని శ్రీ సంజీవరెడ్డి వ్యక్తపరచారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం ఇంకా కొద్దిరోజులలోనే నియమించబడగలదని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రివర్గం విస్తరించేటప్పుడు ప్రా

షెడ్యూల్డు క్యాస్టు ఫెడరేషన్

కార్యకర్తల సమావేశం

సికింద్రాబాద్, నవం 17

షెడ్యూల్డుక్యాస్టు ఫెడరేషన్ కార్యకర్తల సమావేశము 11-11-56 మన్నటి నాడు సికింద్రాబాదులో ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ బి. శ. జగన్నాథంగారి అధ్యక్షతన జరిగింది. వచ్చే జనరల్ ఎన్నికల విషయములో ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా షెడరేషన్ ఆదేశాల ననుసరించి ఫెడరేషన్ యునైటెడ్ ఫ్రంట్‌కు సిద్ధంగా వున్న ఒక కమ్యూనిస్టు పార్టీతో కలసి పనిచేయుటకు నిశ్చయించుకుందని చెల్లడించినారు.

షెడ్యూల్డు క్యాస్టు ఫెడరేషన్ చేసిన కృషితో, బ్రిటిష్ దానములో రూపొందించిన హక్కు "రిజర్వేషన్" అనే హక్కును ప్రజాస్వామిక సిద్ధాంతములపై నడిచే ప్రతిపక్ష పార్టీలు అణగదొక్కుటకు లోబడియయిన విషయము అని అన్నారు. సంతోషించుకున్న హక్కులను నిలబెట్టుకొనుటకు షెడ్యూల్డు జాతులు ఎంతయినా బలిదానం చేయాలి అని వివరించారు. ఎన్నికలలో కొద్దిమంది అభ్యర్థులను ఫెడరేషన్ పోటీ చేయించుకుందని తెలుపుతూ ఫెడరేషన్ విచ్ఛిత్తికి ప్రయత్నించిన వారిని తీవ్రంగా విమర్శించారు.

కులమత భేదము లేనటు వంటి బౌద్ధమతాన్ని అందరు షెడ్యూల్డు జాతులు స్వీకరించవలెను, కలికాలమునుండి మనలను కాపాడగల వుంచిన హిందూమతాన్ని వదులుకుంటేనే షెడ్యూల్డు జాతులు సంఘీకంగా, ఆర్థికంగా, రాజకీయంగా వృద్ధి పొందగలవని వక్కాణించారు.

అఖిల భారత షెడ్యూల్డుక్యాస్టు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోట్రగాడే ఈ నెల ఆఖరులో హైద్రాబాదు రానున్నారు. ఆతనిని ఆహ్వానించుటకు ఒక ఆహ్వాన సంఘము నెలకొల్పుటకు ఫెడరేషను కార్యకర్తల సమావేశము తిరిగి 18-11-56 ఆదివారము నాడు సాయంత్రము 5 గంటలకు జరుగనున్నది. శ్రీ కోట్రగాడే యిక్కడ కార్యకర్తల సమావేశములో ఉపన్యసించెదరు. ముఖ్యమంత్రితో షెడ్యూల్డుజాతుల విషయమై చర్చించెదరు.

హంగెరి పరిస్థితి విచారణ

సమితిచే ముగ్గురు సభ్యుల కమిటి నియామకం

న్యూయార్క్, నవం 17

సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు సోవియటు జోక్యం వల్ల క్లిష్టమైన హంగెరి పరిస్థితిని విచారించుటకై ముగ్గురు సభ్యుల టీమ్‌ను నియమించారు. హంగెరి పరిస్థితిపై జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అనుసరించి ఈ కమిటీ ఏర్పరచబడినది. ఈ ముగ్గురు అన్డార్ గండర్సన్ (నార్వే) ఆర్థర్ లాల్ (ఇండియా) అల్బర్టో లెరాస్ (కొలంబియా), వీరు తమ దేశాల ప్రభుత్వములకు గాక సమితి ప్రధాన కార్యదర్శికే జవాబుదారులై వుండగలరని స్పష్టం చేయబడినది.



నిత్యఖపంచి కార్తిక శు॥ ○ శు. 12-14 గృత్తి రా. 12.49 శు. వ. 1-21 మొ; 2.53 వరకు, వ్యాపపూర్ణిమ సూర్యోదయం అశ్వాధానం పూర్ణిమా స్నిష్టి, గురునానక్ జన్మదినం అనూరాధలో రవిప్రవేశం తె 4.22

నవంబర్ 19 బు॥ పాడ్యమి సోమవారం ఉ 10-18 రోహి రా. 11-22 శు వ. 3-51 మొ; 5-21 వరకు. తె. వ. 4 24 మొ; 5-53 వరకు.

గడ్డపు పులి

వసిష్ఠుడు వాల్మీకి ఆశ్రమానికి వచ్చినపుడు ఒక లేగదూడను అతిథ్యముకోసం చంపినాడు; ఆశ్రమములోని ఒక బాలుడు సహచరియైన మరొక బాలునితో అప్పుడిట్లనెనని అందురు. "నేడు మన ఆశ్రమానికి ఒక గడ్డపు పులి వచ్చి మన లేగదూడను భక్షించింది; చూచావా?" రెండవ బాలుడంతట యిట్లు జవాబిచ్చెనట: "నోటికి వచ్చినట్లు వాగకు, వసిష్ఠమహర్షి?" అందువలన మన పూర్వులు మాంసభక్షణ చేసినను మనమిప్పుడు చేయడం లేదు గనక గొప్పవారమైనామా? కాదు వారి అనుభవలాభం అనాయాసంగా మనకు లభించినది.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 నవంబర్ 18

ఆదివారము

సహకార ఉద్యమాభివృద్ధి

ఆంధ్ర ప్రదేశ్ సహకార శాఖమంత్రి శ్రీ సంజీవయ్యగారొక సమావేశములో ప్రసంగించుచు తెలంగాణమున సహకార ఉద్యమ అభివృద్ధి యొక్క ఆవశ్యకతను ఉద్ఘాటించియున్నారు. వారి ప్రసంగము నిన్న మా పత్రికలో ప్రకటింపబడినది. ఇందులో సహకార ఉద్యమాభివృద్ధిలో పాటు నిమ్నజాతుల ట్రస్టు ఫండ్ మరియు కొండజాతుల వారి సహాయనిధి మొదలైన మరికొన్ని విషయాలనుగూర్చి కూడ సహకార మంత్రిగారు ప్రస్తావించి యున్నారు.

తమ ప్రసంగమున చేనేత సహకార సంఘాలను గూర్చి ప్రస్తావించుచు "పూర్వ హైద్రాబాదు రాష్ట్రములో 145 చేనేత సహకారసంఘాలు ఉండినవి. నేడు తెలంగాణ జిల్లాలలో 125 సహకార సంఘాలు కలవు. ఈ సంఘాల విషయమై కొన్ని సంవత్సరాలుగా ఆడిట్ జరుగలేదు. తెలంగాణలోని చేనేతసంఘాల పరిస్థితిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరలో నివేదించవలసినదని జాయింట్ రిజిస్ట్రారును కోరినాను" అని తెలిపిరి ఈ సందర్భమున మంత్రిగారు ప్రస్తావించిన ఆడిట్ బహుశా సహకార శాఖ యొక్క ఆడిట్ అని మేము భావించుచున్నాము. ప్రతి సంవత్సరము సహకార శాఖ పక్షాన విధి సహకార సంఘాల ఆడిట్ జరుగవలసి యుండును. కాని యీ చేనేత సహకార సంఘాల ఆడిట్ కొన్ని సంవత్సరాలనుండి జరుగకపోవుటకు కారణమేమియో తెలియదు. ఈ సందర్భమున ఆ కారణమునుగూడ మంత్రిగారు వివరించినచో ప్రజలకు అన్ని సంగతులు స్పష్టముగా తెలిసియుండెడివి. జాయింట్ రిజిస్ట్రార్ గారు త్వరలో యీ విషయమై సమర్పించబోవు నివేదిక వివరాలుకూడ ప్రజలకు తెలియజేయబడుట అవసరము.

ఇన్ని సంవత్సరాల ఆడిట్ జరుగక పోవుటవలన బాధ్యత సహకార శాఖమీద పడుచున్నది. సహకార శాఖవద్ద నుండి ప్రజలకు తగిన సహకారము లభించుటలేదని ప్రజలలో అసంతృప్తి వ్యాపించియున్నది. ఏదైనా ఒక విషయమునుగూర్చి, ఎవరైనా వివరణ కోరినప్పుడు, ఎన్ని నెలలు జరిగినప్పటికిని సహకార శాఖనుండి ఆ వివరణ లభించని నిదర్శనాలు కలవని మాకు తెలిసినది. ఉత్తరప్రత్యుత్తరాలలో సహకార శాఖ చాల ఆలస్యము చేయుచున్నదని ప్రజలలో ఒక భావము వ్యాపించియున్నది. ఇందువలన సహకార శాఖ చురుకుగా పనిచేయుటలేదని సహకార కార్యకర్తలలో అసంతృప్తి ప్రబలుచున్నది. అందుచేత సహకారశాఖ రిజిస్ట్రార్ కార్యాలయము చురుకుగా, ఆలస్యము జరుగని రీతిగా, శ్రద్ధతో ఉత్తర ప్రత్యుత్తరాలను జరిపి, ప్రజలు కోరిన వివరాలను వారికి సకాలములో తెలియజేసి, సంపూర్ణముగా సహకరించవలెను. తెలంగాణ జిల్లాలలో సహకార ఉద్యమ అభివృద్ధి జరుగవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించిన సహకార మంత్రిగారు యీ విషయమై తగిన ఏర్పాటులను చేయవలెనని మేము కోరుచున్నాము.

ఒక మనిషికి ఒకే వోటు అనునది సహకార ఉద్యమము యొక్క ప్రాతిపదికసిద్ధాంతము, ఇంకను యీ సిద్ధాంతమును పాటించని సంస్థలు కొన్ని తెలంగాణమునకలవు. ఈ విషయమై సహకారశాఖ గడచిన కొన్ని సంవత్సరాలలో తగినంత శ్రద్ధ వహించినట్లు కనపడదు. ప్రస్తుతము మారిన పరిస్థితులలో, గడచిన సంవత్సరాలలో సహకార ఉద్యమమును సమీక్షించుకొని, లొటుపాటులను గుర్తించుకొని, అవసరమైన మార్పులను గావించుకొని ముందంజ వేయవలసిన ఆవశ్యకత కలదు. ఈ దృక్పథముతో తెలంగాణ జిల్లాల సహకార ఉద్యమము పరిశీలింపబడి భవిష్యద్భివృద్ధికి మరియు వ్యాప్తికి గట్టి పునాదులు వేయబడుట అవసరము.

ప్రజావాణికి ప్రతిరూపం

నెహ్రూజీ జన్మదినోత్సవ సభలో ప్రముఖుల ప్రస్తుతి

విజయవాడ, నవం 17

ప్రపంచం యుద్ధ మేఘాలతో అలముకొనుచున్న సమయమున తన యొక్క ధీశక్తితో- యుక్తిచాతుర్యముతో- శాంతి వాతావరణమును సృష్టించి, ప్రపంచ ప్రజాశ్రేయస్సు పట్ల పాటుపడుచున్న మహనీయుడు అధునిక చరిత్రలో పండితనెహ్రూ ఒక్కడే ప్రపంచ నాయకులలో ప్రతివారూ తమ స్వార్థాశయాల సఫలతకై ప్రతినబూని, ప్రపంచశాంతిని భంగపరుస్తూ వుంటే పండితనెహ్రూ స్వార్థరాహిత్యంగా, భారత ప్రజావాణికి దర్పణంగా- ప్రపంచశాంతిని పెంపొందిస్తున్న మహనీయుడు భారత దేశంతోపాటు చాలాదేశాలు స్వాతంత్ర్యాన్ని పొందినవి. కాని స్వాతంత్ర్యం బడసినవాటినుండి యీ నాటివరకు- భారతదేశంలో జరిగినంతకృషి- యేదేశంలోనూ జరుగలేదు. ఇంత స్వల్పకాలంలో దేశయశస్సును పెంపొందించి, యింతగా అభ్యున్నతిని యే దేశనాయకుడూ యే దేశానికి చేకూర్చియుండలేదు. ఆయన అడుగుజాడలలో దేశం పయనించినవాడు దేశం మరింత అభివృద్ధి మార్గాన పురోగమిస్తుంది. అంటూ విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి డా॥ ప్రకాశ చంద్ర శతపథిగారు నేడు విజయవాడలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో 14 వ తేదీన జరిగిన నెహ్రూ జన్మదినోత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఆంధ్రాయుర్వేద వైద్యమండలివారిచే యేర్పరచబడిన యీ సభకు శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు అధ్యక్షతవహించారు.

శ్రీ వి. కామరాజుగారు ప్రార్థన చేశారు. శ్రీ శతపథిగారు ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు: పండిత నెహ్రూ ప్రజాబాణికి ప్రతిరూపం. నెహ్రూజీకి కూడా కొన్ని అభిప్రాయాలూ, సిద్ధాంతాలూ వున్నాయి. అయితే యితర నాయకులు తమ అభిప్రాయాల్ని, సిద్ధాంతాల్ని ప్రజలపై బలవంతాన రుద్దుతారు. నెహ్రూజీ తన ఆశయ సాధనకై కృషిచేసినా ప్రజాభిప్రాయం తన అభిప్రాయానికి వేతింపదినపుడు ఆయన నిజమైన ప్రజాస్వామికవాదిగా- ప్రజాభిప్రాయాన్ని చేపట్టారు. తదనుసారమే నడుస్తారు.

భాషా రాష్ట్రాల విషయంలో- ప్రత్యేకించి విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణ విషయంలో ఆయనకాలా తీవ్ర వ్యతిరేకి. కాని ముప్పుకోటి ఆంధ్రప్రజల అభిప్రాయం విశాలాంధ్రయేనను వ్యక్తీకరించబడినదాడు దాని కాయన అమోదం తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నిర్మించినారు. ప్రజాబాణికి యెనలేని గౌరవమిచ్చు మన్నింపదిన వ్యక్తి నెహ్రూజీయే. యే దేశంలో యే నాయకుడు తన అభిప్రాయాలకన్నా- ప్రజాభిప్రాయాన్ని మిన్నగా అంగీకరించినది లేదు. నిజమైన ప్రజాస్వామికవాది నెహ్రూ కనుక అది చేయగల్గినారు.

నెహ్రూజీకి కాలురంటే చాలా యిష్టం. కాను, వయసుమీరినవాడా తున్నా, కాలుతనిలోగల ఉత్సాహం చూపుతూ దేశాభ్యున్నతికి కృషిచేస్తున్నారు. యే దేశానికైనా కాలుర బలారోగ్యములే పెట్టని కోట. బాలుర సౌభాగ్యమైనే భారత సౌభాగ్యం ఆధారపడియున్నదని తలుస్తూ తన జన్మదినోత్సవాన్ని బాలుర సంక్షేమ దినోత్సవంగా రూపొందించినాడు.

బాలకుల ఆరోగ్య రక్షణకై ఆంధ్రాయుర్వేద వైద్యమండలి పూనుకొని, ఆ మహనీయుని జన్మదినోత్సవంనాడే ఉచిత వైద్యసహాయము చేయ తలపెట్టడం హర్షణీయం. ఆయుర్వేదం మానవులలోగల ఈర్ష్యాద్వేషాలను బాపి, సాత్త్వికత్వాన్ని పెంపొందించునట్టి శాస్త్రము. ఈ శాస్త్రాభ్యున్నతికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకొనుట ప్రోత్సహించాలని, సనాతన ధర్మం ఆయుర్వేదీయులపైనదని శ్రీ శతపథిగారన్నారు. ఆయుర్వేద సిద్ధాంతాల్ని గూర్చి విపులీకరించినారు.

విజయవాడ మున్సిపాల్టీ మాజీ చైర్మన్ శ్రీ పోతిన గణపతిరావు శాస్త్రిగారు ప్రసంగిస్తూ నెహ్రూ నాయకత్వమును కొనియాడినారు.

కవిరాజు మోహన్‌గారు-నెహ్రూ జన్మదినోత్సవం శోభనుండి బీదలకు ఉచిత వైద్యసహాయం చేయ ఆంధ్రాయుర్వేద వైద్యమండలి పూనుకుందని అన్నారు.

అధ్యక్షులు శ్రీ చదలవాడ పిచ్చయ్య గారు వక్కాణిస్తూ, బాలుర ఆరోగ్యాభివృద్ధికై నెహ్రూ జన్మదినోత్సవంనాడు ఆంధ్రాయుర్వేద వైద్యమండలివారు ఉచిత వైద్యసహాయం చేయుతంపెట్టినందుకు తమ శుభాకాంక్షలను నిల్లడి చారు శ్రీమోహన్ గారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసెను.

పండుగలూ పర్వాలూ

ఇండియాలో పండుగలకీ, పర్వాలకీ, ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. నవరాత్రి, సంక్రాంతి, సంవత్సరాది, దీపావళి వగైరా జాతీయమైన పండుగలన్నింటికీ మత సంబంధమైన విశిష్టతతో పాటు ఆర్థికమైన ప్రాధాన్యత కూడా ఉంది. ఇంటవరుపకి మొన్న గడచిపోయిన దీపావళి తీసుకోండి, తేలిపోతే తనరా సంపత్తి చూడండి. దనరాలకు సరస్వతీ పూజలు చేసినవారే దీపావళినాడు లక్ష్మీదేవిని అరాధిస్తూ ఉంటారు. ఈ లక్ష్మి నేపథానికి చాలా విస్తృతమైన అర్థవ్యాప్తి ఉంది. పగడు జవాహారి, పశుసంపద, భూమి ఇళ్ళు, వాకిళ్ళు ఇత్యాదులన్నీ ఐశ్వర్య సౌభాగ్యాల కిందకే వస్తాయి. మానవుడు వీటి ఆర్జనలో నమగ్నుడై వీటిని పూజ్యవస్తువులుగా, ఆరాధ్యదైవంగా పరిగణిస్తాడు- కొందరి ఆచారం ప్రకారం, పండగరోజున కళ్ళుతెరవడంతోటే మొదటగా డబ్బు, నగలమీదనే దృష్టిసారించాలి లేకపోతే లక్ష్మి ప్రసన్నంకాదు. సరస్వతీ పూజనాడు, జీవనోపాధికి ఆధారభూతమైన పరికరాలను- పుస్తకాలు, కలం, గనపం, వాద్యం, యంత్రం వంటివాటిని- పూజచేస్తాడు- పశువుంచ దరిత్రకు రూపురేఖలు తీర్చిదిద్దడంలో, మత ఆర్థిక సంబంధమైన శక్తులు ఎంతో ప్రాబల్యం వహించాయి. ఆధునిక యుగంలో, ఐశ్వర్య సంపదలు నిరుపయోగంగా మూలపడి అంటే వాటిని ఐశ్వర్యం కిందనే పరిగణించకు- ఇనుపపెట్టెలలో మూలిగేడబ్బు ఎందుకూ కొరగాదు- అంతచేతఅది ఉన్నా, లేకపోయినా ఒకటే. అలాగే కష్టపడి ఆర్జించిన సొమ్మును నగలకిందట మారిస్తే అడబ్బు వ్యర్థమే అవుతుంది- పశుసంపదను సద్వినియోగంచేసుకోని వారు ఆ సంపదకూడా కొరగానిదే అవుతుంది- బంజరు భూములను, బీడుపొలాలను ఆస్తిగా కాక ఋణంకిందనే పరిగణించాలి.

పుష్టికరమైన ఆహారం, బట్టలు, గృహవసతి, రవాణా సౌకర్యాలూ, ఉద్యోగావకాశాలు. ఇవి మానవుని ప్రాథమిక అవసరాలలో ప్రథమ గణ్యమైనవి. ఈ అవసరాలను పరోక్షంగాగాని ప్రత్యక్షంగాగాని తీర్చడానికి తోడ్పడే ప్రతిదీ ఐశ్వర్యం క్రిందనే లెక్క. దేశంలోని లేదిన బ్రహ్మాండమైన ఎరువుల ఫ్యాక్టరీలు, బట్టల మిల్లులు, కుటీర పరిశ్రమలూ, పారిశ్రామిక సంస్థలు, రైల్వేలు, నౌకలు, విమానాలు, టెలిఫోన్, రేడియో వగైరా సౌకర్యాలు, వ్యవసాయ పరికరాలూ, ఇవి అన్నీ ఐశ్వర్యోత్పత్తికి పాదనాలే. ఈ బ్రహ్మాండమైన వ్యవస్థను నిర్వహించేసిబ్బంది కోసులకు శిక్షణచేసే వారిని సాంకేతికులనూ, నర్సులూ, యితరసాంఘిక సేవకులు వీరంతా దేశంలో ఎంతో ప్రముఖమైనపాత్ర వహిస్తున్నారు.

ఈ అన్ని రకాల కృషి ఫలితమే జాతీయాదాయం ప్రథమప్రణాళికాకాలంలో జాతీయాదాయాన్ని నూటికి 11 వంతులు పెంచాలని లక్ష్యంగా ఈ ఆదాయం నూటికి 18 వంతులు పెరుగుదల చూపింది. 1952-53వ సంవత్సరపు ధరలనుబట్టి చూస్తే జాతీయాదాయం 20,600 కోట్ల వరకు పెరిగినట్లు లెక్క తేలింది. ద్వితీయ ప్రణాళిక క్రింద జాతీయాదాయం నూటికి 25 వంతులు పెరుగుతుందని అంచనా వేయబడింది. అనగా 13,850 కోట్లకు పెరుగుతుంది. 25 ఏళ్లు గడచిన తర్వాత అనగా అయిదు పంచవర్ష ప్రణాళికలను అమలు జరిపిన తర్వాత జాతీయాదాయం ద్విగుణీకృతమౌతుందని అంచనా అయితే ఈ మహత్తర లక్ష్యాన్ని సాధించాలంటే భారతీయులు యావన్మందీ పిత్రుపంచి కృషిచేస్తూ, పెరగవేసిన డబ్బును సద్వినియోగ పరచవలసి ఉంటుంది. జీవితం సుఖప్రదం కావాలన్న మనవందుకలు, పర్వాలూ ఇతోధికంగా ఉత్సాహ భరితం కావాలన్నా అందుకు ఇది ఒక్కటే మార్గం.

రాజకీయ, సాహితీవేత్తలకు కృత్యంకిత మహోత్సవం

హైద్రాబాద్, నవంబర్ 17

నేటి ఉదయం 'ఆంధ్ర' యువతీ మండలి' భవనంలో ఆంధ్రప్రదేశులో రాజకీయ రంగం ప్రముఖులైన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు మరియు యువ ఆంధ్రలో కవిన గ్రంథాలైపేరు ప్రఖ్యాతుల గడించిన అశేషశేముషీ ప్రతిభానందన్నులను శ్రీవిశ్వనాథసత్యనారాయణగారికి ప్రముఖ రచయిత శ్రీచదలవాడ పిచ్చయ్యగారు తమ కావ్య కన్యకలను సమర్పించుకొన్నారు.

కావ్యాంకిత సందర్భంలో శ్రీఅల్లూరి సత్యనారాయణ రాజు ప్రసంగిస్తూ తమకూ పిచ్చయ్యగారికి చాలా కాలంనుండి ఉన్న సన్నిహిత సంబంధాన్ని పురస్కరించుకొని పిచ్చయ్యగారు తమకు తెలియవరచకుండానే కార్యసంరంభాన్ని ఉద్యుక్తులై తీరా సమయంలో తమతో అనియం ప్రస్తావించునరికి కాదనలేక ఒప్పుకున్నానేగాని, కావ్య కన్యకను చేబట్టు సంకటి సామర్థ్యం తమలో సాహితీపరంగా లేదని శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు ఉద్ఘాటించారు. అనంతరం కవినమ్రుట్టు శ్రీవిశ్వనాథసత్యనారాయణగారు ప్రసంగిస్తూ, తమకు ఆప్యాయంగా పిచ్చయ్యగారు అంకితం చేస్తామని చెప్పుటవల్ల యీకావ్యాన్ని అంకితంపొందినానని చెబుతూ ఇంకా ఇలా అన్నారు: "నేడు అన్ని రంగాలలో పైపూత వ్యవహారాలు డంబాచారాలేగాని యథార్థదృష్ట్యా ఏరంగంలోను సమగ్రంగా కృషిచేయు అలవాటే తప్పిపోయింది రాజకీయ రంగంలో ఉన్నవారు సాహిత్యంతో ముఖావంగా ఉన్నంతసేపు సాహితీవేత్తలకు, సాహితీ క్షేత్రానికి ఎంత మాత్రం ఉపయోగం లేకూరదు. రాజకీయ వేత్తలు సాహిత్యావలోడన కొంతగానున్నా కొంతయైనా చేసినటయిన సాహిత్యం సాహితీ వేత్తలు పురోగమించడానికి అవకాశంఉండేది. సాహితీసభలూ, కార్యక్రమాలు అరుపుకొనడానికి ఒక సాహితీ భవనం ఆంధ్ర రాజధానిలో కట్టించి అందు అది ఆంధ్ర కవులు మొదలుకొని యీనాటి ప్రసిద్ధాంధ్ర కవుల చిత్రపటావిష్కరణం జరిపిస్తే బాగుంటుందని కవిన గ్రంథులు సలహాఇచ్చారు.

అనంతరం శ్రీదాశరథి మాట్లాడుతూ, నిత్యజీవన రంగంలో సత్యశోధనకే ఆధునికుడు కృషిసాగిస్తున్న పిచ్చయ్యగారు యీనాడు తమ కావ్య కన్యకలను అంకితం చేయనప్పుడు కూడా అట్టి సత్యాన్వేషణగలవ్యక్తులనే ఎన్నుకున్నారు. వారి నాటకాలు ప్రపంచంలో మంచికీ, చెడుకూ నీతికీ, అనీతికీ, నిరంతరం నిర్వరామంగా జరుగుచుపోరాటమునే వివిధ పాత్రలద్వారా ప్రతిబింబించాయి. పిచ్చయ్యగారు సాహితీ రంగంలో అడెక్కనిచేయి. వారిసాహితీప్రాథమికవారి నాటకాలలో అక్షరాలావ్యక్తీకరింపబడిందని అన్నారు. అనంతరం శ్రీదేవులపల్లి రామానుజరావు ప్రసంగిస్తూ పిచ్చయ్యగారి నాటకాలుచాలా ప్రశస్తంగా ఉన్నాయన్నారు. కృతికర్తా, కృతిభర్తలు ఒకొక్కరంగములో దధీచులని పొగడినారు. బి. రామకృష్ణరావుగారు అవధాన కృష్ణదేవరాయలని వాకొన్నారు. విశ్వనాథ సత్యనారాయణగారు నరేనరి అన్నారు- ఇందరు పెద్దల ప్రత్యక్షములో తాతుధిక ప్రసంగం చేయనున్నారు.

శ్రీ సి. నారాయణరెడ్డి పొగడలు పదలవాడ పిచ్చయ్యగారిని గురించి ప్రస్తావించి వారుకల్లూరివారికి విశ్వనాథ సత్యనారాయణగారికి తమ కావ్యకన్యకలను సమర్పించి ఉద్దేశాన్ని వివరించారు.

సభాంతమున పిచ్చయ్యగారుఅగ్రాసనాధిపతులకు,సభానందులకు కృతజ్ఞతాభినందనము లనర్పించారు. పక్షకులందరు పచోభోజనానంతరం పట్టించిన భోజనంచేసి పిచ్చయ్యగారి నభినందించారు.

ఢిల్లీ సమావేశ నిర్ణయాలు

చాలావరకు పాకిస్థాన్ ఆమోదించగలదని ఆలీ

శాస్త్రిమిజోజో

కలకత్తా, నవంబర్ 17

ఇండోనేషియా ప్రధాని ఆలీ శాస్త్రిమిజోజో ఢిల్లీలో ఇండియా నిలోన్ ఇండోనేషియా బర్మా ప్రధానులు తీసుకొన్న నిర్ణయాల చాలా వాటిని పాకిస్థాన్ ప్రధాని ఆమోదించగలరని అన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం ఏ అంశాలపై భిన్నాభిప్రాయాలు కలవో తమ అభిప్రాయాల కొలంబో రాజ్యాల ప్రధానులకు తెలుపగలదు అనినూచించారు.

వీరు కరాచీనుండి నిన్న డమ్‌డమ్ విమానాశ్రయంలో దిగారు. ఢిల్లీలో జరిగిన కొలంబో రాజ్యాల ప్రధానుల సమావేశంలో తీసుకొనబడిన నిర్ణయాలు అంగీకరించ వలసినదిగా తాము పాకిస్థాన్ ప్రధానిని కోరినట్లు తెలిపారు.

డిసెంబర్‌లో చైనా ప్రధాని పాకిస్థాన్ పర్యటన

పెకింగ్, నవం 17

చైనీస్ ప్రధాని చౌ ఎన్ లై పాకిస్థాన్‌కు డిసెంబర్ నెల మధ్యలో వెళ్ళగలరని అధికారికంగా ప్రకటింపబడినది.

చౌ- ఎన్- లై- కాంబోడియాకు నవంబర్ 22న వస్తారు. అక్కడినుండి నవంబర్ 28 వరకు ఢిల్లీకి వేరుకొనగలరని భావింపబడుచున్నది. భారతదేశంలో వీరు రెండు రోజులు ఉంటారు. ఇక్కడినుండి నేపాల్ వెళ్ళుతారు.

ఆంధ్ర ప్రదేశ్

పరిశ్రమల అభివృద్ధికి కేంద్రప్రభుత్వ సహాయం

హైద్రాబాద్, నవం 17

భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోగల జెర్రిబాడిలో (శ్రీకాకుళం జిల్లా)గల మాంగనీసు పరిశ్రమ వృద్ధి పరచడానికి 8½ లక్షలడబ్బు ఋణరూపంగా ఇవ్వడానికి నిశ్చయించినట్లు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సు శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రకటించారు. వీరు కేంద్ర ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె-సి- రెడ్డిని ఇక్కడ కలిసికొని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విషయాలపై సంప్రదించారని తెలిసినది. వీనితో పాటు కొత్తగూడెం, సింగరేణి బొగ్గు గనులు, రామగుండం థర్మల్ ప్రాజెక్టు అభివృద్ధి పరచు విషయంలో నూడ కేంద్ర మంత్రితో శ్రీ కళా వారు మంతనాలు జరిపారని అధికారవార్తల భోగట్టా

'మూసీ'లో కార్తిక స్నానం

హైద్రాబాద్, నవం 17

రేపు 'కార్తీక పౌర్ణమి' రోజున మూసీనది నీటిలో జనం స్నానం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి నిచ్చినట్లు అధికారిక్యా తెలియచ్చింది.

ఎస్. బి. గిరి ఆరోగ్య స్థితి

సికింద్రాబాద్, నవం 17

బోధన కర్మాగార ఫ్యాక్టరీ మేనేజిమెంట్ 25వ వుంది జీజనల్ కార్మికుల తొలగింపబడినందున 21 రోజుల నిరశనదీక్షను ప్రారంభించిన పబ్లిక్ సభ కార్యదర్శి యస్ బి గిరి 15 వ తేదీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాదకర్ణి మరియు డాక్టర్ మసూద్ హుసేన్‌లు పరిశీలించారు.

వీరు 15 పౌండ్లు బరువు తగ్గారు

లేఖావళి

గ్రామపంచాయతీలు

ఆర్యా!

ఈమధ్య పంచాయితీ కమిటీలు ప్రతి పల్లె గ్రామములో గ్రామాభ్యుదయ కార్యక్రమములు నిర్వర్తించుటకు ప్రభుత్వము అనుమతినైనిచ్చిన కల పద్ధతిద్వారా ఏర్పరచటం జరుగుతున్నది. కాని కొన్ని గ్రామములలో మాత్రం ఎవరో గ్రామములోని కొందరు స్వార్థపరులైన నాయకులు వారి స్వలాభముల దృష్టియందుంచుకొని ఎన్నికలు లేకుండానే కొందరు పంచాయితీ కమిటీ అధ్యక్షులుగా, ఇతరులొకరు కార్యదర్శిగా వారిలోవారు కూడ కలుసుకొని తహసిల్ ఆఫీసులోఎన్నికలద్వారా వారు ఎన్నుకొనబడిన సభ్యులుగా చెల్లడిచేసుకొనుట జరిగినది. ఈవిధముగా ఏర్పడిన పంచాయితీ కమిటీ ఖమ్మం జిల్లా యిల్లెందు తాలూకా కుండితాపురం గ్రామము ఒకటనిచెప్పుకొనవచ్చును.

అధ్యక్షుడు ఊరిలో వారందరివద్ద జాకీ పెట్టి ఎవరికి తిరిగియివ్వకఅడిగినవారిమీద సామదానభేద దండోపాయంలు ప్రయోగించుటంవలన ప్రజలకు అపరిమితమైనన్యాయం కలిగి సంఘబహిష్కరణచేయుట జరిగినదానికి తట్టుకొనలేక అతడు దూరగ్రామములకు తరలుటకూడా జరిగినది. అనుకోవ్యక్తి చాలిమంగలి × కుళ్ళు తెగలకు చెందిన వ్యక్తులను కట్టుకొని యెవరికీ తెలియకుండాపంచాయితీకమిటీఅను పేరుతో ఎన్నికైన సభ్యులుగా ప్రకటించుకొని ప్రభుత్వంవద్దకుండి పంచు సహాయమును స్వార్థమానకుఉపయోగపరచుకొనుచు యిష్టానుసారముగా ప్రవర్తియట జరుగుచున్నది. ప్రజాస్వామ్య ప్రభుత్వములో ప్రజలే ప్రభుత్వమని తెలియక కొందరు ప్రజాద్రోహులు పైకార్యలకు ముఖావము పహించినను వారిచర్యలు అంతటితో ఆగక అమాయక ప్రజలపై దాడిచేయుటకూడా జరిగినది. ప్రజాభ్యుదయంకొరకు పనిచేసేవారెవరైనా ఎన్నికలు లేకుండానే సభ్యునయతతోపని చేస్తే ఎవరికీబాధ కలిగిందట.

ఇట్లు

వెంకటేశ్వరరావు

పండితాపురం -17-11-56

అనంతారం చెరువు మరమ్మత్తు

ఆర్యా!

కాలూకా సిరిసిల్లలోని అనంతారము గ్రామమునందు ఒక పెద్దచెరువు కలదు. ఇది గ్రామమునకు కొద్దిదూరంలో ఉండి కొంత విశిష్టతను కలిగియున్నది. చారిత్రకముగా ప్రసిద్ధి కెక్కినచెరువు 50 నం॥ క్రింద గండిపడి పాడైపోయినది. యిప్పుడు ఒక చిన్న బాట దానినుండి ప్రవహిస్తూ నీరంతయు గ్రామమునకు ఉపయోగపడక మానేరు నదిలో కలిసిపోవుచున్నది. పూర్వము దీనిని బాగుచేయుటకై ప్రభుత్వము కొంత ధనమును మంజూరుచేసినది. కాని అధికము ఎండువల్లనో చెరువుమరమ్మత్తుకై ఉపయోగింపబడలేదు. అందువలన పాడి పంటలు అభివృద్ధికావలసిన ఈగ్రామమునకు తీరని నీటికొరత ఏర్పడినది. ఈమధ్య కొందరు ఉన్నతోద్యోగులు వచ్చి చెరువును తనిఖీచేసి గ్రామస్తులకు మరమ్మత్తుకై తగిన హామీఇచ్చియుండిరి. కాని యింతవరకు ఎటువంటి చర్యతీసుకొనబడలేదు. అందువలన గ్రామములోని ఎన్నో ఎకరాల భూమి సాగులేక బీడుపడియున్నది. కావున ప్రభుత్వము వారు తొందరగా చెరువు విషయమై తమ శ్రద్ధను తెలుపుని దానిని మరమ్మత్తుచేయుతీసు తగిన చర్యలు తీసుకొని గ్రామములోని బీడుభూములసువంటభూములలోమార్పుగలరని

దూరపు కొండలు...

గూడూరి రాఘవేంద్ర

సిగ్నల్‌కాగానే రైలు బంటులా కొచ్చింది. నన్నెందుకు పట్టుకపోతున్నారు? చెప్పండి! నాకుస్వేచ్ఛ లేదా? చెప్పరేం! నన్ను పోనియ్యండి...పోనీ యండి. నాఇష్టమున్నట్టు చేస్తాను? మీకేం? మాట్లాడరేం. "చెవిటివాని ముందు శంఖుఊదినట్లుంది" మాట్లాడరేం! మూగవారా? అని గొంతుదించుక అన్నాడురావు తుది మాటలను. ఆమాటలుఅగాధంలోంచి కొచ్చినట్లున్నవి.

ఊఁ నడు తర్వాతచెప్తాము. బావిలోనికి తొంగిచూస్తూ మాట్లాడిన మాటలవలె అన్నారుపోలీసులు.

... ...

పోలీసులు రావును ఇనస్పెక్టరు ముందు నిలబెట్టారు.

ఏం? ఈయన ఏంచేశాడు.

రైలుక్రిందపడి ఆత్మహత్యకు సిద్ధపడ్డాడుసార్. ఇంతలోనే మేము.

ఊఁఅబ్బబ్బ ఏంఆత్మహత్యలు! ఏంఆత్మహత్యలు! "చెవులోనిజోరీగ లాగా" ఏం బాధపెడ్తున్నాయి. అబ్బబ్బ ఏంఆత్మహత్యలు ఏంలెక్కచచ్చేవారు ఏకారడవిలోనో చావక 'చెవులోనిరాయిలా' మమ్మలను బాధపెడ్తున్నారు. అబ్బ! నేనొచ్చిన నుండి ఇద్దరిని పెలుగులోకి ఒక్కడు పెలుగుకు భయపడ్డ జైలునఅధికారంలోపడ్డాడు. మళ్ళీ ఈఅవతారం! అబ్బ! ఇనస్పెక్టరు గ్రీష్మకాలంలో ఉక్కపోస్తే చీదరించుకొనేలాగా అన్నాడు. ఏమోయి? ఆత్మహత్య మీ రేటులో 'కీ' యిచ్చిన కీలుబొమ్మలాగున్నట్టుంది. జీవితమంటె తైతక్కలాటనుకున్నావా! అసలు జీవితానికేమన్నా కలుపుందా? లేదా? జీవితమంటె పాములో చెలగాటము తెలుసా! ఆత్మహత్య చేసుకోనని హామీయిస్తే విడిచిపెడ్తాను లేకపోతే జైలు! హుఁఅధికార, వేదాంతముతో ఆత్మహత్య విముఖుణ్ణి చేయటానికి పూనుకొన్నాడు

నేను ఆత్మహత్య చేసుకుంటె "పానకంలోని పుడకలా మధ్యన మీరేమిటి? నాకుస్వాతంత్ర్యం ఉంది. నా ఇష్టం. నన్నెందుకు పట్టుకొచ్చారు- చెప్పండి! చెప్పండి! పిచ్చివానిలా ఆవేశంలో బాధగా అన్నాడురావు.

స్వాతంత్ర్యం అంటె ఇష్టమున్నట్లు సంచరించడంకాదోయి. నాకు స్వాతంత్ర్యంఉందని నడిబజారులో పరుగుటావా? అదిచిత్రభ్రమ- ఉన్మత్తుడిలాగా మాట్లాడుతున్నావు. స్వాతంత్ర్యానికి పొలిమేరలున్నాయోయి- చదువుకొన్న వాళ్ళే నడినంద్రంలోని నావలాఅజ్ఞానంధకారంలో పడిపోతే ఇక దేశ ప్రగతి ఎక్కడుంటుంది నీవే యోచించు.

యోచించాను, బాగాయోచించాను. అసలు నన్నుపోనియండి. నేనుసుఖపడ్డం మీకిష్టంలేదా? నేను జీవించడాని కనమర్తుణ్ణి జీవించలేను- నన్ను వెళ్ళనీయండి- కొంచంలో కొంచమున్నా భూమాత భారం తగ్గుతుంది. అన్నాడురావు.

పిచ్చి భ్రమలోపడి భూమ్మీది చేష్టలా గెలగెల తన్నుకుంటున్నావు. భూమాత తనకు ఎందరుకుమారులున్నా అందులో ఒక్కరిద్దరు దక్షత లేరం తక్కువగనుక్నాడని భావిస్తుందా? మీవుమిక్కిలి హృదయ భారంఎక్కువగనుతుంది కాని. నరే కుర్చీలోఇలా కూర్చోఅని జాలిగా గట్టూర్పు విడిచాడు ఇనస్పెక్టరు.

నాకు వేదాంతమునవసరం. నేను చచ్చినా బ్రతికినా ఈలోకాన కొకటే అన్నాడురావు కలత నిద్రలోనుండి తేరుకొన్నట్లు బ్రాథగ్గా.

చెప్పండి? మీకభిప్రాయంతా చెప్పండి! హృదయ భారమున్నా తగ్గుతుంది.

వినండి!

మేము కాలేజి అంతం చేసి ఉద్యోగంచేయడ మారంభించాము. మేము జీవితరుచిని చూడనిరోజుల్లో ఉష్ణన్యాసాలను ఎన్నో ధరించిన కాళ్ళమే.

నాకు సంఘసంస్కరణ చేయాలని ఆశయంహృదిలోనాట్యంచేసేది. వితంతు, బాల్యవివాహాలు స్త్రీ సముద్ధరణ నాకుహృదిలో మెదిలేవి. యువకత్వం ఊటలాఉప్పొంగ ఉత్సాహం నాలోఉరకలెత్తింది. ఆ తరుణానికి యువకత్వంఅనివుప్పంవిక నీంచగా భ్రమరంతన్నువలపించిసాలపించి మధువునుగ్రోలి మళ్ళీ కానరాకుండా పోతుందని ఊహించిందాపు వలెనే మంచిచెడ్డ విచక్షణ ఉండడం మంచిది. జీవితంలో కొన్ని ఘట్టాలే మైలు రాళ్ళవంటివి. వాటిని తప్పించుకొని లేక ధైర్యంగా ఎదుర్కొని జయించినవాడే సుఖంగా జీవించగలడు. కాని నేనుఓటమి పొందాను.

అవును ఆమె గుణాన్ని మీరు మార్చుటకు అసలే ప్రారంభోత్సవం చేయలేదు. పైగా చెడుగుణాలను పాముకు పాలుపోసి పెంచినట్లే పెంచారు. ఆమె కులటు అని మీకు తెలుసు. అయినప్పుడు మీరు కులట బారినుండి రక్షించటానికి ప్రయత్నించలేదు. ఆమె అతిస్వేచ్ఛను అడ్డగించలేదు అన్నాడు ఇనస్పెక్టరు మేల్కొలిపే మాటలతో.

అవును! నిజం...నిజం...ఆమెకు తల్లిదండ్రులనే ఆనకిట్టలేదు. అయినప్పుడు జలం స్వేచ్ఛగా ఇష్టానుసారముగా ప్రవర్తించినట్లే ఆమె ప్రవర్తించింది. ఆమెయొక్క బీదతనం ఇంకా కులటగామార్చేసింది. అవును ఇనస్పెక్టరు నిజం....నిజం....

ఆఁ....ఆఁ.... ఆవేళ పడకండి. మీకు ఇంతవరకు ఈ ఆలోచన తట్టలేదుకదూ! అందుకే ఆవేళ పడుతున్నావు.

అవును! ఆతరువాత కొన్నాళ్ళకు మళ్ళీ మా ఊరికే బదిలీ అయింది. అక్కడికి కాక వేరే స్థలం బదిలీకై చాలా పయత్నాలుచేశాను కాని ఫలం పెద్ద సున్న.

మీరు నివసించే ఊరికే మీఉద్యోగం ట్రాన్స్‌ఫర్ అయిందా?

అంటె మాఊరు వేరేవుందిలెండి. కాని జీవనోపాధికి లేక ధనసేకరణకు ఆ ఊరొచ్చాను.

ఊఁ అన్నాడు ఇనస్పెక్టరు.

ఇక్కడ కొన్నాళ్ళు జీవితపు యాత్ర గడిపాను కాని ఆమె అందని పళ్ళకు ఆర్రులుచాచి దూరపు కొండలు నునుపుఅనే భ్రమతోఉన్న సంపదను కాలదన్ని ఎవడితోనో లే....చి....పో...యిం...ది. అనగానే ఓకన్నీటి చుక్క భూమిపైరాలి ఇంకిపోయింది.

ఆకన్నీటి చుక్కతోనే మీ అజ్ఞానం అంతరించింది. అనుభవం మనిషిని సుఖపంథాలోకి తోస్తుంది. అనుభవం ఒక గొప్ప వస్తువు. అబ్బ! ఎంత కరుణామయగాథ. ఎవరన్నా సాహసించి నల్లురినీ కాదని ఎవరినో ఉద్ధరించబోతే ఉద్ధరించబడ్డవారే వారికి శత్రువులవుతారు సహజం.

అవును మీరేచెప్పండి? ఎక్కణ్ణయితే నేను తల్లిదండ్రుల సంఘాన్ని కాదని పెళ్ళిచేసుకొన్నానోఅక్కణ్ణే నేను పతనమయ్యాను అంటే లోకం ఏమంటుంది? లోకంతనను ఎదరించిన వాడు పతనం కావాలని చూస్తుంది. కాని పైకి మేము సంతోషంగాఉన్నప్పుడు లోకం పొగుడలేదా చిలుకాగోరెంకల్లా ఉన్నారని కాని పతనమయినప్పుడు ఎంత కసి తీర్చుకుంది! పాములా బుసకొట్టింది. "చెప్పగా వినని వాణ్ని చెడుగా చూడాలి" అన్నట్లుఆమె మంచిదికాదూ అంటే వినాడూ! నేనేదో ఘనకార్యం చేస్తున్నానని, ఒక స్త్రీని ఉద్ధరిస్తున్నానని పెళ్ళి చేసుకొన్నాడు ఇప్పుడేకుయిందా? పాముకు పాలుపోసి ఇంట్లో ఉంచుకుంటె ఎప్పుడో కాటువేయక మానుతుందా? వానికి తగ్గట్టు ఇక ఈసారి చేయకుండా తగిన శాస్తి చేసింది. అంటూ నానా కూతలు కాకమ్మకథలతో అరిచింది. లోకం ఎంత నిర్దాక్షిణ్యమైనది ఒకడు నూతిలో పడ్డాడంటె అతన్ని నూతిలోనుండి లేవదీయకపోగా 'నూతిలోపడ్డవానిమీద నేనూరరాళ్ళు విసురుతుంది. కాని మేము సుఖంగాఉంటె సంఘం ఎంత పొగడేదో ఊహించు సంఘం అనే సముద్రంపై రాయిఅనే కొండి. నేను పడ్డానంటె రాతుచుట్టూ అలలు లేచినట్లు లోకం కారుకూతల కేంతక్కువ. అంతే కాకుండానంధ్రంలో స్థాయి క్రిందికి పోయినట్లే నన్ను అణచివేసింది. అంటే కాదు. సంఘంకాక మెత్తని పులికూడా. పులి నర్కనువార్ళ కీలుబొమ్మలా సంఘం ధనవంతుల చేతిలో కీలుబొమ్మ. మిగతా ప్రజలపైకి అడవి పులి ఫరిగెత్తినట్లే బీదలపై సంఘం తన ఇష్టానుసారంగా, క్రూరంగా ప్రవర్తిస్తుంది! ఏమంటారు!

అవును మీరు చెప్పింది చాలా వరకు నిజం

సంఘం ఎల్లప్పుడూ మావిచ్ఛిత్తినే కోరుతుంది. ఆ విచ్ఛిత్తే జరుగుతే ఏ మానవత్వంగల మానవుడు బ్రతుకదలుస్తాడు చెప్పండి అప్పుడు నామనస్సెలా ఉంటుందో ఊహించుకొండి. నా మనస్సు వర్షాకాలపు మేఘాల్లో నండిపోయింది నాకుండె గడియారంలా కొట్టుకుంది. నాఆశయం ఒక్క సారి పాతాళ లోకానికి అణగిపోయింది.

ఆశయానికీ- ఆచరణకీఉన్న సంబంధం నాకిప్పుడు చాలాఅర్థమయింది. ఆశయాన్ని ఆచరణకి తేవడం ఒక విధమైన అగ్ని. ఇది ఒక ఇల్లు అనే మానవుణ్ణి దహించివేస్తుంటే ఎలావస్తువులను ఇవతల పడవేయడంలోనే ఉంటుంది గొప్పతనం. అలాగే ఆశయాన్ని ఆచరణలోకి తేవడం అన్నాడు బాధగా రావు. ఇక కథ అయిపోయింది కదా అని ఉచ్ఛ్వాస నిశ్వాసలు బాగా తీస్తున్నాడు.

ఇంతకీ మీపేరు?

రావు.

ఆఁ ఆశ్చర్య పోయాడు ఇనస్పెక్టరు.

మీఊరు? తల్లిదండ్రులు? అని ప్రశ్నల వర్షం కురిపించాడు.

నిరిసిల్ల తండ్రి రామారావు తల్లి లక్ష్మి.

కరీంనగర్ జిల్లాకదూ! అన్నాడు. ఇనస్పెక్టరు ముఖంలో ఆశ్చర్యం నవ్వు అగుపడింది.

అవును? ఏం? ఎందుకు ఆశ్చర్యం?

ఏమోయి? మీరేనా ఈస్థితికి దిగజారిపోయింది. అబ్బ! ఘోరం? మిస్టర్ రావు.

నేనేనోయి! ఆనాడు మీ పెళ్ళిని నిన్నొప్పించి ఉడిగింప చేయాలని విశ్వప్రయత్నం చేసినవాళ్ళం! మా చెల్లి పెళ్ళియిపోయి సుఖంగాఉంది. నీవంటే ముఖ్యంగా నీ రచనలంటే నాకు అపారమైన ఇష్టం. ఒక్క సం॥లో ఎంత మార్పు.

ఆఁ మీరా?

అవును! మేమే అన్నాడు ఇనస్పెక్టరు. ముఖకవళికలుచూస్తే ఏదో విషయాన్ని గురించి ఆలోచిస్తున్నట్లుంది.

ఆ క్షమిస్తారా?

క్షమించటానికేముంది. చేతిలో చిక్కినానని భయపడ్తున్నావా? సింహం చేతిలోని ఎలుక పిల్లలా ఎందుకు భయపడ్తున్నావు. నేను అటు వంటి వాణ్ణయితే నీకథ ఎవడు విను దైల్లోపడేసి హాయిగా కూర్చుందుకు కాని వారికి సన్మార్గమైన మార్గం చూపాలని వారి జీవితంలో చేసిన పొరపాట్లను తెలిపి బ్రతుకుపై ఆశను చిగురింపచేసే నాప్రయత్నం.

నరేకాని నాకు రెండవ చెల్లెలుంది. రావుగారూ పెళ్ళికాలేదు. మీ కథలంటె ప్రాణం విడుస్తుంది.

నరే బావగారూ! వెళ్దాం పద ఇంటికి చూద్దువు గాని పద మీ ఆవిడను.

ఆఁ... ఆశ్చర్యంగా అన్నాడు రావు.

ఊఁ..

దశాంశ పద్ధతి విశిష్టత ఏమి?

రత దేశంలో కొలతలనూ, తూనికలనూ ప్రమాణీకరించ వలసిన ఆవశ్యకత 80 ఏళ్ళక్రితమే గుర్తించబడింది. రూపాయ బరువునుబట్టి ఏర్పడిన "తులాలు-శేర్లు" పద్ధతి సరియైన తూనికల నివ్వలేనందున ఆపద్ధతి పనికిరానిదిగా పరిగణించబడింది. ఇంగ్లండుదేశపు "అడుగులు-పౌనులు" పద్ధతి భారతప్రజలకు అలవాటులేనందున ఆపద్ధతి కూడా పరిశీలించబడలేదు. దశాంశ పద్ధతి అమలులోకి రాకపోయినా, అదే మనదేశానికి అనువైనదిగా గుర్తించబడింది. బ్రిటిషుదేశపు తూనికలపద్ధతి భారతదేశానికి తగదని అంటూ 70 ఏళ్ళక్రితమే జాన్ స్ట్రైచీ యీలావ్రాశారు. "బ్రిటిషు దేశపు కొలతలూ, తూనికలపద్ధతి చాలక్లిష్టమైనది. అయినా దానినే బ్రిటిషువారు అనుసరించడానికి కారణం; శతాబ్దాలుగా ఆపద్ధతి అమలులోవుండడం, ప్రజలుదానికి అలవాటుపడడమే. ఈపద్ధతి ఇంత క్లిష్టమైనదని తెలిసిఉండీ, భారత దేశంలో ప్రవేశపెట్టడం ఎంత మాత్రమూ వాంఛనీయం కాదు."

కొలతలూ, తూనికలవిషయంలో దశాంశపద్ధతిని ప్రవేశపెట్టి భారత దేశం నిర్ణయించింది. ఇది ప్రపంచంలో అనేకదేశాలలో అమలులో ఉన్నపద్ధతిని పైగాదైనందిన వ్యవహారాలకు యీపద్ధతి వాడకం ఎంతో తేలిక. ఒకఉదాహరణ చూడండి.

మీటరుబట్ట 1 రూపాయి 30 నయాపైసాలచొప్పున 3.5 మీటర్ల బట్ట ఖరీదు=3.5×1.30 =4.55 రూపాయలు (అంటే 4 రూపాయల 55 నయాపైసాలు.) ఇది సులభగుణకారమే.

ఇప్పుడు అమలులోఉన్న పద్ధతిలో ఒక ఉదాహరణ చూద్దాం. గజంబట్ట రు. 1-6-0 చొప్పునమూడున్నరగజాల బట్టఖరీదు మూడున్నర×11/16=రు. 4-13-0. అంటే మొదట రు. 1-6-0 ను 3 చేత గుణించాలి. అణాలను రూపాయలలోకి మార్చాలి. ఆతరువాత రు. 1-6-0 ను రెండుచేత భాగించి పైమొత్తాన్ని యీమొత్తాన్ని కలపాలి.

దేశంలో ఇప్పుడు 100 విభిన్న పద్ధతులు అమలులో వుండడంవల్ల దేశానికంతకూ ఒకేవిధమైన కొలతలూ, తూనికలపద్ధతిని ప్రవేశపెట్టడం ఎంతో ఆవశ్యకమైంది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోకొన్ని ప్రాంతాలలో పైలీఅంటే 5 శేర్లు, అదేరాష్ట్రంలో మరికొన్ని ప్రాంతాలలో నాలుగు శేర్లూను. ఉత్తర ప్రదేశ్‌లోగోధుమ ఖరీదుచేసినప్పుడు మణుగుకు 60 శేర్లు- అయితే పిండిని ఖరీదుచేసినప్పుడు అదేమణుగుకు 40 శేర్లుమాత్రమే.

దేశంలో ఒకేరకమైనపద్ధతి అమలులో లేకపోవడంవల్ల టోకువ్యాపారులు రైతులను మోసగిస్తూన్నారనీ, అందువల్ల వ్యవసాయదారుకు నష్టం కలుగుతోందనీ, వివిధరాష్ట్రాల ఫలసాయం కొనుగోలుశాఖ ఉద్యోగులు తెలియచేశారు. ఉత్పత్తిదారువద్ద నుంచి కొనేటప్పుడు పెద్దసైజు తూనికలూ, కొలతలూ, వాడకందార్లకు అమ్మేటప్పుడు చిన్నసైజుతూనికలూ, కొలతలనూ వ్యాపారులు ఉపయోగిస్తున్నారని ఇలాంటిపద్ధతులు అమలులోఉండడంవల్ల రైతు టోకు వ్యాపారినీ,టోకువ్యాపారి రైతునూ అనుమానించవలసివస్తుంది. టోకు వ్యాపారి తూనికలో చేసేమోసానికి ప్రతిగా రైతు తనఫలసాయంలో చెత్తా, చెదారంకూడా కలుపవచ్చు.

దేశానికంతకూ ఒకేపద్ధతి తూనికలనూ, కొలతలనూ ప్రవేశపెట్టడం వల్లనే యీదుర్వ్యాపారాన్ని నివారించ వీలవుతుంది. దశాంశపద్ధతిని ప్రవేశపెట్టడంలో లక్ష్యమేఇది.

"దేశంలో కొలతలూ, తూనికలపద్ధతి అరాచకంగాఉంది. మనం దశాంశపద్ధతిని ప్రవేశపెట్టినానరే, లేకపోయినానరే, దేశంలో కొలతలూ, తూనికలపద్ధతిని సంస్కరించి దేశానికంతకూ ఒకేపద్ధతిని రూపొందించడం అవసరం." అని 1947 లోనే రాజాజీఅన్నారు. అయితే, ఏది ప్రమాణం? ఇప్పుడు దేశంలో అమలులో ఉన్న ఏ పద్ధతీకూడా ప్రమాణీకరించడానికి తగినదికాదు, అవి ఒకవిధంగాన్నూ లేవు, పోనీ విస్తారం వాడుకలోనూ లేవు. ఉదాహరణకు దక్షిణభారత దేశములో శేరు అంటే ఎవరికీ తెలియదు. అదే శేరు ఒకచోట 8 తులాలకు సమానం, మరొకచోట 40 తులాలకూ, 112 తులాలకూకూడా సమానము. అయితే, మనం కిలోగ్రాము బరువుగల ఒక తూనికశేరు అని పేరుపెట్టి; దానిని ప్రమాణీకరించవచ్చును. అయితే శేరు మార్పు తప్ప, ఆ శేరు అంటే ఇంకా చాలామందికి కొత్తగానే ఉండవచ్చును.

"అడుగులూ-పౌనులు" పద్ధతి అమలులో ఉన్న బ్రిటనులోకూడ దశాంశపద్ధతే విశిష్టమయిందని గుర్తించబడింది. కెల్విన్ ప్రభువు ఇలా అన్నారు.

"అడుగులూ-పౌనుల పద్ధతిని అనుసరించడంవల్ల గుమాస్తాలూ, ఇంజినీర్లూ, సర్వేయర్లూ, వ్యాపారులయొక్క కాలం వృథాగా ఎక్కువ ఖర్చు అవుతోంది- దశాంశ పద్ధతిని ప్రవేశపెట్టడంవల్ల ఇంజినీర్లకూ, వ్యాపారులకూ, చిల్లర వర్తకులకూ లెక్కలు కట్టడములో చాల కాలం కలిసివస్తుంది."

ఇంజినీర్లూ, శాస్త్రవిద్యార్థులూ ఇదివరకటినుంచే దశాంశపద్ధతిని వాడుతున్నారు. మనలో చాలా మందికూడా ఏదోవిధంగా దశాంశ పద్ధతిని వాడుతూనేఉన్నారు. ఉదాహరణకు మనం రేడియోను 351 మీటర్లకూ, లేదా 61 మీటర్లకూ త్రిప్పి సంగీతము వింటాము. కెమెరాలో 6×9 సెంటీమీటర్లపైనా, లేదా 6×9 సెంటిమీటర్లపైనా మనం ఫోటోలు తీస్తాము. 100 మీటర్ల పరుగనా, 400 మీటర్ల పరుగనా, 5 వేల మీటర్ల పోటీ అనీ క్రీడలుకూడా దశాంశ పద్ధతిపైనే నిర్వహించబడుతున్నాయి.

వచ్చే పదేళ్ళలోనూ వివిధ శాఖలవారు దశాంశపద్ధతిలోనే తమ వ్యవహారాలను సాగిస్తారు. ఉదాహరణకు రైల్వేలు మొదట్లో తమ సిబ్బందికి దశాంశపద్ధతి వాడకంలో తర్ఫీదునిస్తాయి. తరువాత తమ ఛార్జీలనూ, టైమ్‌టేబులును ఇప్పటి పద్ధతిలోనూ దశాంశ పద్ధతిలోనూ ఏకటిస్తాయి. ఇక, తృతీయదశలో పూర్తిగా దశాంశపద్ధతి ప్రవేశపెట్టబడుతుంది. అలాగే, తంతితపాలా శాఖ, రక్షణ మంత్రిత్వశాఖ, కస్టమ్సుశాఖ మొదలైన ప్రభుత్వ శాఖలుకూడా క్రమంగా దశాంశ పద్ధతినిప్రవేశపెట్టనున్నాయి. అయితే, దైనందిన వ్యవహారాలకు అడ్డు రాకుండా నెమ్మదిగా యీ మార్పులు చేయబడతాయి.

అంటే మరో పదేళ్ళకు యీ మార్పు పూర్తి అవుతుంది. అప్పుడు దైనందిన వ్యవహారాలలో దశాంశ పద్ధతే ఉపయోగించబడుతుంది. అప్పటికి దేశంలో ప్రజలందరూ యీ పద్ధతికిఅలవాటుపడేఉంటారు. ఆ పద్ధతిని అనుసరించడం మొదలుపెట్టిన తరువాత ఆ పద్ధతియొక్క సౌలభ్యం, విశిష్టత ప్రజలకు పూర్తిగా అవగాహన కాగలదు.

దశాంశపద్ధతి విశిష్టతను ప్రశంసిస్తూ భారతప్రధాని ఇలా అన్నారు:

"మార్పులను ప్రతిఘటించే స్వభావం మనది. అనాదిగా వస్తున్న పాత సంప్రదాయాలనూ, అలవాట్లనూ, మార్చడానికి మనము యిష్టపడం. అయితే, మన దేశములో దశాంశ పద్ధతిని ప్రవేశపెట్టాలన్న నిర్ణయం ఎంతో ప్రశంసనీయమైనది. శాస్త్రవేత్తకూ, సాంకేతిక విజ్ఞానికి, గణాంకశాఖ ఉద్యోగులకూ యీ పద్ధతే ఎంతో అనువైనది. ప్రజలకుకూడా యీ పద్ధతి ఎంతో సౌకర్యంగాఉంటుంది. మొదట్లో యీ పద్ధతి కొంచెము కష్టదాయకంగా ఉన్నా, ఆ కష్టం ఎంతోకాలం ఉండదు."

భారత దేశంలో మత్స్య పరిశ్రమాభివృద్ధి కృషి

డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్

మన ప్రజల ఆహారంలో మాంసకృత్తులు సమకూరడానికి జంతుమాంసం ఎంత అవసరమో ఆహారానికి చేపలు కూడా అంతే అవసరం. పోషక ఆహారం నలభైశాతం మనం నివేదికనుబట్టి భారత ప్రజలకు కనీసం 40 వేల లక్షల టన్నుల చేపలు అవసరం కాగలవు. ప్రస్తుతం మన ఉత్పత్తి 11 లక్షల టన్నులు.

దేశ జనాభా త్వరత్వరగా పెరుగుచున్నందున, ఆహారపదార్థాల అవసరం ఎక్కువఅవుతున్నందున, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మత్స్య సంపదను అభివృద్ధి చేయడంపట్ల భారతప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధను వహిస్తున్నది. అప్పటికి ప్రత్యేక మత్స్య పరిశ్రమ శాఖలు నాలుగైదు రాష్ట్రములలో మాత్రంవున్నాయి. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో యిప్పుడు అనేక రాష్ట్రప్రభుత్వాలు మత్స్య పరిశ్రమాభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్నాయి.

పరిశోధనా కేంద్రాలు

1947 లో రెండు కేంద్ర మత్స్య పరిశోధన కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. అందులో ఒక కేంద్రము సముద్ర జలాలలోని చేపలకు సంబంధించిన విషయాలను గురించి, రెండవది మంచినీటి చేపలకు సంబంధించిన విషయాలను గురించి పరిశోధనలు సాగిస్తున్నాయి. ఆరెండు కేంద్రముల క్రింద అనేక ఉపకేంద్రాలు పని చేస్తున్నాయి. 1948 లో సముద్రగర్భంలోని చేపల పట్టడానికి ఒక కేంద్రం నెలకొల్పబడింది.

తొలి పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రాల మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకాలకు 413.6 లక్షల రూపాయలు, కేంద్రం పథకాలకు 100 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. గత 10 సంవత్సరాలలోను రాష్ట్రప్రభుత్వాలకు 166న్నర లక్షల రూపాయల ధన సహాయము యివ్వబడింది.

చేపల పెంపకం

భారతదేశంలోని అన్నిరాష్ట్రములలోను చేపల ఉత్పత్తిని పెంపొందించడానికి తీవ్రమైన చర్యలు తీసుకోబడుతున్నాయి. మంచినీటి చెరువులలోను, యితర జలాలలోను మంచినీటి చేపలు పెంచబడుతున్నాయి. భారతభూభాగములో మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేయడానికి కేంద్ర భూభాగ మత్స్యపరిశోధన కేంద్రం విశేషంగా తోడ్పడుతున్నది. భారతదేశంలో అనేక రకాల చేపలున్నాయి.

క్రొత్తగా నిర్మించబడిన నదీలోయ ప్రాజెక్టులపద్ద గల రిజర్వాయర్లుకూడా చేపలను పెంచడానికి ఉపయోగించబడుతున్నాయి. మెట్టూరు ఆనకట్టవద్ద గల రిజర్వాయరుకు చేపల ఉత్పత్తి కేంద్రముగా రూపొందించబడింది.

సముద్రజలాలలో ఉత్పత్తి

తీరప్రాంతాలలోను, సముద్రములోని లోతుప్రాంతాలలోను చేపలు పట్టడానికి యంత్రాలు ఉపయోగించబడుతున్నవి. మోటారుఇంజనులతో నడిచే పడవలు చేపలు పట్టడానికి ఉపయోగించబడుతున్నాయి. క్రొత్తరకం పడవలను తయారు చేయడానికి ప్రపంచాహార సంఘము ప్రవీణులు, నార్వేదేశానికి చెందిన ప్రవీణులు కోస్తారాష్ట్రాలకు తోడ్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వము బొంబాయిలోను, పశ్చిమ బెంగాలు ప్రభుత్వం కలకత్తాలోను ట్రాక్టర్లద్వారా కృషి జరుపుతున్నాయి. ఇతరచోట్లకుకూడా అవి విస్తరింపచేయబడగలవు.

సహకారపద్ధతిలో మార్కెటింగ్ సౌకర్యాలు

భారతదేశంలో చేపలకు క్రయ విక్రయ సౌకర్యాలు కల్పించడము కొంచెం క్లిష్టమైనది. సహకార సంఘాలు ఆర్థిక లోపాలవల్ల యీ విషయాలలో ప్రశంశనీయమైన కృషిని సాగించలేకపోయాయి. బహుళార్థసాధక సహకారసంఘాలను నెలకొల్పడానికి ప్రయత్నము జరుగుతున్నది.

విదేశ సహాయము

ప్రపంచ ఆహార సంస్థ భారత దేశ మత్స్యపరిశ్రమకు సాంకేతిక సహాయము సమకూరుస్తున్నది అమెరికా సాంకేతిక సహాయశాఖవారు యంత్రాలయూపంలో, సాంకేతిక నిబ్బందీ యూపంలో సహాయం చేస్తున్నారు. ఇండియా, నార్వేల సహకార కార్యక్రమంక్రింద తిరువాన్కూరు-కొచ్చిన్‌లో మత్స్య పరిశ్రామిక కేంద్రం నెలకొల్పబడింది.

శిక్షణ కేంద్రాలు

మత్స్య పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను నిర్వహించేందుకు శిక్షణపొందిన సిబ్బందిని సమకూర్చడానికికూడా మన దేశములో అనేక శిక్షణకేంద్రాలు నెలకొల్పబడగలవు. కొంతమందిని శిక్షణకొరకు విదేశాలకు పంపుతారు.

ప్రత్యేక శాఖలు

కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు విదేశ ప్రవీణుల సమష్టి కృషి ఫలితముగా మత్స్యపరిశ్రమను బహుముఖాలుగా అభివృద్ధి జేయడానికి కృషి ప్రారంభమైనది. దేశ అవసరాలకు సరిపోయిన మత్స్యసంపదను లభింపచేయడానికి మరికొంతకాలం పడుతుంది. సప్లయి ఎక్కువ కావాలనీ, ధరలు తగ్గాలని, జెస్తవారి ప్రతిపత్తి పెంపొందాలని తరుచుగా కోర్కెలు వినవస్తూవుంటాయి.

కేంద్రప్రభుత్వం ఆర్థిక, సాంకేతిక సహాయాలను సమకూరుస్తున్నాయి. శాయశక్తులా సహాయపడుతున్నది. అయితే మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదే. రాష్ట్రప్రభుత్వాలు లేనిచోట్ల ప్రత్యేక శాఖలను నెలకొల్పితే, అభివృద్ధి తీవ్రతరంగా సాగగలదనా సలహా కాగలదని చెప్పుట చర్విత చర్వణమే. ఉదాహరణకు, వై- ఎమ్- సి- ఏ- ప్రపంచ మహాసభ సంగతే చూడండి. పరమాణుశక్తిని మానవాభ్యుదయ సాధనకు ఏ విధంగా వినియోగించుకోవచ్చుననే విషయమై పర్చల ద్వారానూ, పఠన పరిశీలనల ద్వారానూ యువజనులలో నవనవోన్మేషమైన ఆసక్తిని రేకెత్తించడానికి అనుసర్తనీయమైన కార్యక్రమాన్ని రూపొందించే బాధ్యతనుగా స్వీకరించింది. యుగోస్లావియా యువజనోద్యమ కేంద్రసంస్థ నాయకురాలు ఆదేశంలో యువజనోత్సవాలవల్ల సమాజానికి కలుగుతున్న పరమ ప్రయోజనాన్ని గురించి, పరిశీలన జరపబూనుకొన్నారు. క్వేకర్ సంఘానికి చెందినవారు కొందరు కీన్యాలో ఒక యువజన శిబిరాన్ని నిర్వహింపదలచారు. దీనికి ప్రపంచ విజ్ఞాన సమితి సహాయంకూడా లభించింది.

ఇలాంటి పనులన్నిటికీ ప్రపంచ విజ్ఞాన సమితి సహాయం లభిస్తూ ఉంటుందన్నారు కదా! అదెలాంటి సహాయం? అని అడుగు తారుకొంతమంది. మాటవరసకు అభ్యుదయ సాధనకు అణుశక్తి వినియోగావకాశాల పరిశీలన కార్యక్రమం సంగతే తీసుకోండి. ఈ సందర్భాలలో వై-ఎమ్- సి- ఏ దేశంవారు తమ పరిశీలనలను క్రోడీకరిస్తూ ఒక ప్రత్యేక సంచికను ప్రచురించడానికి ప్రపంచ విజ్ఞాన సమితి సహాయం చేస్తున్నది- పైగా, నాలుగు యువజన నాయకులు ఒక విద్వద్గోష్ఠిని ఏర్పాటు చేయడానికి కూడా వీరు సాయం చేయగలరు. వీరికి యిందుకు సంబంధించిన సమాచార సేకరణలో తగు విధంగా సహాయ పడడానికి ఒకనిపుణుణ్ణికూడా పంపించగలరు

ప్రపంచ యువజనోద్యమానికి మానవికి పట్టుగొమ్మ

స్వచ్ఛందస్వయం సహాయకార్యక్రమానికి ప్రపంచ విజ్ఞాన సమితి అండదండలు

యువజనాభ్యుదయానికి ప్రపంచ విజ్ఞాన సమితి తలపెట్టిన బహుళ కార్యక్రమాలలో యువజనుల సమష్టి కృషికి ప్రాధాన్యమిచ్చే పరిణాలికలు చాలా ఉన్నాయి. వీటిల్లో ప్రాధాన్యమంతా పరిశ్రమకే. ఎందుకంటే అంతర్జాతీయ ప్రతినిధి వర్గాలవారు జాతీయ సంఘాలవారూ, పరస్పర సహకారం ద్వారానూ, సహాయం ద్వారానూ, అమలు జరిపే ప్రతి కార్యక్రమం కూడా ప్రపంచ వైజ్ఞానిక సమితి ఆశయాదర్శాలకు అనుగుణంగా ఉన్నంత కాలం వాటికి సమితి ప్రత్యేక సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ లభిస్తూనే ఉండగలవు.

ఈ లక్ష్య సాధనకు అనువైన పెక్కు కార్యక్రమాలను సమితి ఆమోదించింది. ఎలాంటి కార్యక్రమాలకు ఎలాంటి సహాయాన్ని ఏ రూపంలో అందచేయాలో కూడా చిట్టాలో సమోదు చేయడం జరిగింది. అయితే, యీ కార్యక్రమాలన్నీ అపూర్వమైనవీ, సరికొత్తవీ కానక్కరలేదు. ఇవి వేటికవే ప్రత్యేకమైనవి. అయినప్పటికీ ఇవి సమష్టిగా యువజనాభ్యుదయానికి సమితి ఆశయాలకు సంపూర్ణమైన దోహదాన్ని చేకూర్చేవిగాకూడా ఉంటూ ఉంటాయి. దేశ దేశాలలోనియువజనులు ఒకరినొకరు అర్థం చేసుకోవడం ద్వారా అంతర్జాతీయ సామరస్యాన్ని, సామరస్యాన్ని పెంపొందింప చేయడానికీ, తమ ఉనికికి కారణభూతమైన జాతులూ సంఘాల ఆర్థిక సాంఘికాభ్యుదయానికి జరిగే కృషిలో సమచితంగా పాల్గొనేటట్టు ప్రోత్సహించడానికీ సమితి కంకణం కట్టుకొన్న సంగతి లోకవిదితమే. అనగా, యీ సంద

బొగ్గుగని కార్మికుల సంక్షేమం

బొగ్గుగని కార్మికుల సంక్షేమకార్యక్రమాలు ద్వితీయప్రపంచయుద్ధ కాలంలోనే ప్రారంభమయ్యాయి. కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడుతూ పారితోషికోత్పత్తులను పెంపొందించడమే యీకార్యక్రమాల లక్ష్యం- 1942 లో కార్మిక సంక్షేమకార్యక్రమ సలహాదారు నియామకం జరిగింది- బొగ్గుగని కార్మికుల సంక్షేమ నిధి 1944 వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది- ఈనిధి రోజురోజుకూ వృద్ధిఅవుతూ వచ్చింది.

భారతప్రభుత్వం 1947 లోబొగ్గుగనికార్మికుల సంక్షేమనిధి చట్టాన్ని ఆమోదించింది. 1947 జూన్ 14 వ తేదీన ఆచట్టం అమలులోకివచ్చింది- ఈచట్టంక్రింద రెండుప్రత్యేక నిధులు ఏర్పాటు చేయబడ్డాయి- బొగ్గుగని కార్మికుల గృహనిర్మాణ నిధిఒకటి, సంక్షేమనిధి మరొకటీను- ఇంత వరకూ సంక్షేమనిధికి 7,53,35,428 రూపాయలూ, గృహనిర్మాణనిధికి 3,49,79,575 రూపాయలూ వసూలయింది.

బొగ్గుగనుల వదనుంచి రవాణా చేయబడేబొగ్గుపై టన్నుకు నాలుగణాలనుంచి ఎనిమిదణాలవరకూ సెస్సును విధించి భారతప్రభుత్వం యీనిధికి డబ్బు సమకూరుస్తోంది- సెస్సు పరిమితినికూడా భారత ప్రభుత్వమే నిర్ణయిస్తుంది- ప్రస్తుతం టన్నుబొగ్గు రవాణాకు ఆరుఅణాల చొప్పున ప్రభుత్వంసెస్సు వసూలు చేస్తోంది- ఈవిధంగా వసూలయిన మొత్తాన్ని ఏడూ, రెండునిష్పత్తిలో సంక్షేమనిధికీ, గృహనిర్మాణనిధికీ కేటాయిస్తున్నారు.

నిధి నిర్వహణ

కేంద్రప్రభుత్వమే యీనిధికార్యక్రమాలను నిర్వహిస్తుంది- ఇందుకు ఒకసలహాసంఘంకూడా ఏర్పాటయింది- సలహాసంఘంలో ప్రభుత్వ ప్రతినిధులూ, యజమానుల ప్రతినిధులూ, కార్మికుల ప్రతినిధులూ సమాననిష్పత్తిలో ఉంటారు-

బొగ్గుగని కార్మికసంక్షేమశాఖ కమీషనరు యీనిధికి ప్రధాననిర్వహణాధికారి- ఈనిర్వహణ వ్యవస్థలో ఇద్దరు డెప్యూటీకమీషనర్లూ, ఒకప్రధాన సంక్షేమోద్యోగీ, ఒక సంక్షేమోద్యోగీ, ఒక సంక్షేమోద్యోగిని, 27 మంది అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్లూ ఉన్నారు- కొన్నిగనులకు కలిపి యీఇన్‌స్పెక్టర్లనునియమిస్తారు- పేరు యీనిధిమొత్తంనుంచి నిర్వహించబడే కార్యక్రమాలను పర్యవేక్షించడమేగాక, కార్మికులకు సంబంధించిన వివిధచట్టాల సక్రమనిర్వహణకు తోడ్పడుతారు.

గృహనిర్మాణ కార్యకలాపాలు

బొగ్గుగనులలో పనిచేసే కార్మికులకువసతిచాలాఅసంతృప్తికరంగా ఉన్నందున, యీనిధి మొదట్లోగృహనిర్మాణ కార్యకలాపాలకే అత్యధిక ప్రాధాన్యంఇచ్చింది. ఝరియాబొగ్గుగనులవద్ద భూమిలో 1506గృహాలూ, రాణీగంజ్ బొగ్గుగనులవద్ద విజయనగర్‌లో 48 గృహాలూ, బొకారో బొగ్గుగనులవద్ద 369 గృహాలూ, గిరిడీ బొగ్గుగనులవద్ద 100 గృహాలూ, కొరియా బొగ్గుగనుల ప్రాంతంలో 40 గృహాలూ యీనిధి సహాయంతో నిర్మించబడ్డాయి.

బొగ్గుగనులు పట్టణానికి చాలా దూరంగా ఉన్నందున యీపథకం అంతప్రజాదరణ పొందలేదు. అందువల్ల మరొకపథకం రూపొందించబడింది- ఈకొత్తపథకంక్రింద బొగ్గుగని యజమానులకు, నిర్మించబడనున్న గృహానికి 600 రూపాయల చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది- ఈసబ్సిడీమొత్తం ఆతరువాత పెంచబడింది- 1953 డిసెంబరు 31 వ తేదీలోగా నిర్మాణం పూర్తిఅయినగృహాలకు ఒక్కొక్క గృహానికి 750 రూపాయలకు మించకుండా, నిర్మాణానికి అయినఖర్చులో నూటికి 25 వంతుల భాగం సబ్సిడీగా ఇవ్వబడింది- ఈ పథకంక్రింద 2,805 గృహాల నిర్మాణం మంజూరయింది.

అయితే, యీపథకంకూడా అనుకున్నంతవేగంగా సాగనందున, యీపథకం కొంతసవరించబడింది- సవరించబడిన పథకంప్రకారం, బొగ్గుగని యజమానులకు నిర్మించబడగల ప్రతిగృహానికి అయ్యేఖర్చులోనూటికి 25 వంతుల సబ్సిడీ (7,500 రూపాయలకు మించకుండా-) నూటికి 47 నుండి వంతుల అప్పు (రు- 1,102-9-0 మించకుండా) ఇవ్వబడుతుంది- ఈపథకంక్రింద 2756 గృహాలనిర్మాణం మంజూరు చేయబడింది.

వైద్య సౌకర్యాలు

కార్మికులకు తగినంతగా వైద్య సౌకర్యాలను కలిగించాలనికూడా యీ వ్యవస్థ నిర్దేశించింది- ఆసుపత్రులు నడిపేందుకు బొగ్గుగనుల నుంచి రవాణాచేయబడే బొగ్గుపైటన్నుకు ఎనిమిదిపైసలచొప్పున గనియజమానులకు సబ్సిడీ ఇవ్వబడుతుంది. ఝరియా, ముగ్మాబొగ్గుగనులవద్ద యీవ్యవస్థ ఆసుపత్రులను నెలకొల్పింది- ముగ్మాఆసుపత్రి సంచార చికిత్సాలయంగా మార్చబడింది.

విషమరోగాల చికిత్సకుగాను ఝరియా, రాణిగంజ్ బొగ్గుగనుల ప్రాంతంలో 4 ప్రాంతీయ ఆసుపత్రులనెలకొల్పబడ్డాయి. బొకారో బొగ్గుగను వద్దఘనసాగ్రిలోను, కరన్‌పూరా- రామ్‌గఢ్ బొగ్గుగనులవద్ద నైసారాయ్‌లోనూ, పెంచిలోయా బొగ్గుగనుల వద్ద జమాయ్‌లోనూ, వింధ్యప్రదేశ్ బొగ్గుగనుల వద్ద ధన్‌పురీలోనూ కూడా అలాంటి పెద్దఆసుపత్రులునెలకొల్ప బడనున్నాయి- కొరియాబొగ్గుగని ప్రాంతంలో ఒక ప్రాంతీయ ఆసుపత్రిని నిర్మించే విషయం ప్రస్తుతం పరిశీలించబడుతోంది.

ధన్‌బాద్, కల్లా (అసన్‌సోల్) లవద్ద యీవ్యవస్థ రెండుపెద్ద ఆసుపత్రులను నిర్మించింది- వాటిలోఆధునిక వైద్యసామగ్రి అమర్చబడింది- ధన్‌బాద్ ఆసుపత్రిలో 122 మంచాలు, కల్లాఆసుపత్రిలో 166 మంచాలూ ఏర్పాటుచేయబడ్డాయి- ఈ ఆసుపత్రులలో శస్త్రచికిత్స, చెవి, ముక్కు, కండ్ల వైద్యాలలో అరితేరిన నిపుణులు పనిచేస్తున్నారు- ధన్‌బాద్‌లోని కేంద్రఆసుపత్రిలో మంచాలసంఖ్యను 20 కి పెంచాలని ఇటీవలే నిర్ణయించబడింది. కల్లా (అసన్‌సోల్) ఆసుపత్రిలో కూడా మంచాల సంఖ్యను పెంచే విషయం కూడా యోచింపబడుతోంది.

క్షయ ఆసుపత్రులు

గని కార్మికుల ఉపయోగార్థం రాణిగంజ్, ఝరియా బొగ్గుగనుల వద్ద శిర్‌సోల్, కొత్రాస్‌లవద్ద రెండు క్షయ ఆసుపత్రులు నిర్మించబడ్డాయి. రాంచీలోని రామకృష్ణ సంస్థ క్షయ ఆసుపత్రిలో ముప్పైమంచాలుగల ఒక వార్డును యీనిధి నిర్మించి, నిర్వహిస్తుంది. వివిధ రాష్ట్రాలలో క్షయ ఆసుపత్రులలో బొగ్గుగనుల కార్మికుల నిమిత్తం కొన్నిమంచాలు ప్రత్యేకించబడ్డాయి. కొత్తగూడెం లో సింగరేణీ బొగ్గుగనుల సంస్థ ఆసుపత్రిలో క్షయవార్డుకు విద్యుద్దీపాల సౌకర్యం కల్పించడానికీ, ఆధునిక వైద్య సామగ్రిని ఖరీదు చేయడానికి గాను గ్రాంటులు మంజూరు చేయబడ్డాయి.

అసన్‌సోల్, టేటుల్‌మారీ ఆసుపత్రులలో క్షయరోగ చికిత్సకురెండు వార్డులు నిర్మించబడ్డాయి. ఈవార్డులలో చేరేకార్మికులకు చికిత్సకయ్యే ఖర్చు, భోజనాదులకయ్యే ఖర్చును కూడా యీనిధి భరిస్తుంది.

ప్రసూతి కేంద్రాలు

ఈ వ్యవస్థ ఇప్పటివరకూ ఆధునిక వైద్య సామగ్రులు గల ఆరు ప్రసూతి కేంద్రాలను నెలకొల్పింది. మిగిలిన బొగ్గుగనుల ప్రాంతాలలో కూడా మాతా శిశు సంరక్షణాలయాలను నెలకొల్ప తలపెట్టబడింది. మహిళల ఆరోగ్యరక్షణకు లేడీ డాక్టర్లు కూడా నియమితులయారు.

ఈ వ్యవస్థ మలేరియా నివారణ శాఖను కూడా ఏర్పాటు చేసింది. వీరు బొగ్గుగనుల పరిసరాలలో గల గ్రామాలలో డి.డి.టి. చల్లి, వారిని మలేరియా బారినుండి సంరక్షిస్తారు. వారికి పాలుడిస్తికా బిళ్ళలనుకూడా సరఫరా చేస్తారు.

బహుళార్థ సాధక సంస్థలు

వయోజన కార్మికులకు సాంఘిక విద్య నరిపేందుకు యీ వ్యవస్థ బహుళార్థ సాధక సంస్థలను నెలకొల్పింది. అప్పుడే ఇలాంటి 41 సంస్థలు స్థాపించబడ్డాయి. ఐదు సంస్థల నిర్మాణం సాగుతుంది. మరో తొమ్మిది నిర్మించ బడతాయి.

కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలకు కుట్టువనిలోనూ, అల్లకంలోనూ, తదితర చేతిపనులలోనూ యీ సంస్థలలో తర్ఫీదు ఇవ్వబడుతోంది- తాల్చార్, రాజస్థాన్, అస్సాం, కొరియా బొగ్గుగని ప్రాంతాలలోని బాల, బాలికా పాఠశాలలకు యీ వ్యవస్థ గ్రాంటులు కూడా ఇస్తోంది.

వినోద సౌకర్యం

బొగ్గుగని కార్మికుల విజ్ఞాన, వినోదార్థం, యీవ్యవస్థ సంచార సినిమా విభాగాలను నిర్వహిస్తోంది. వయోజనులకూ, బాలలకూ ఆట స్థలాలు నిర్మింపబడ్డాయి. ప్రతి సంస్థవద్ద ఒక్కొక్క విహార కేంద్రంకూడా నిర్మించ బడింది.

ఇవన్నీ కూడా యీ నిధి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రాథమికమైనవి మాత్రమే. కార్మిక శ్రేయస్సాధనకై ఉపలక్షించబడిన యీ కార్యక్రమాలు అహరహం వృద్ధి చెందుతున్నాయి.

ప్రపంచ యువజనోద్యమానికి పట్టుగొమ్మ

(3 వ పేజి తరువాయి)

ఇంకోసంగతి చూడండి. ఎక్కడో దూరంగా ఉన్న మడగాస్కర్‌లో కొంతమంది బాలభటులు కలిసి తమ గ్రామస్థులకు చూపడం కోసం, ఒక చిన్న సినిమా తీయదలచుకున్నారను కోండి! ఇందుకు సంబంధించిన కాయ కష్టమంతా వారేపడతారు. సినిమా తియ్యడం, దానిని గ్రామాలకు తీసుకు వెళ్ళడం, అక్కడ ప్రదర్శనాలు చెయ్యడం వగైరా తిప్పలన్నీ వారే పడతారు. కాని ఇందుకు కావలసిన డబ్బంతా మాత్రం ప్రపంచ విజ్ఞాన సమితి మంజూరు చేసింది. సినిమా ఎల్లా తీయాలో సలహా చెప్పింది. ఇతి వృత్తమైన గ్రామీణ ఆరోగ్యానికి సంబంధించిన సమాచారమంతనీ సరఫరా చేసింది. ఈ విధంగా సమష్టి యువజనులను కార్యాచరణ శీలురను చేసే కార్యక్రమం 10 వేళ్ళ కృషి ఫలితం; యీ రంగంలో ఒక దశాబ్దిగా ప్రపంచ విజ్ఞాన సమితి ఎంతో కృషి సాగిస్తోంది. ఇదంతా నిశ్శబ్దంగానే జరిగిస్తూ వచ్చింది. ఎందుకంటే, యువజనులను కూడ గట్టుకు రావడం యువజన సంస్థలను నెలకొల్పడం సమితి ప్రత్యక్ష కార్యక్రమాలలో ప్రధానాంశం కాకపోవడం చేతనే మ్యూనిక్ సమీపంలో గాంధీశు దగ్గర రెండవ ప్రపంచ యుద్ధానంతరం, అంతర్జాతీయ యువజన సంస్థ స్థాపనకు ప్రపంచ విజ్ఞాన సమితి ఎంతో కృషి చేసింది. ప్రపంచ విజ్ఞాన సమితి యీ వారు జాతీయ అంతర్జాతీయ యువజన సంస్థల సమ్మేళన కేంద్రంగా వ్యవహరిస్తున్నది. దేశ దేశాల యువజన సంస్థల మధ్య సహకార సద్భావాల సాధనలోనూ సమాచార స్వీకరణ, వితరణ కార్యక్రమాలలోని ప్రోత్సాహ ప్రోద్బలాలు కనిపించడంలోనూ, తాను చెయకుండి చేయవలసినది చాలా ఉన్నదనీ ప్రపంచ విజ్ఞాన సమితి మొదట్నుంచీ అభిప్రాయ పడుతూనే ఉంది. అందుచేత నేయువజన సంస్థల పట్ల ప్రపంచ విజ్ఞాన సమితి తన దృష్టిని చాలవరకు కేంద్రీకరించింది కూడా. ముఖ్యంగా 30 అంతర్జాతీయ యువజన సంస్థలతోనూ, 115 స్వచ్ఛంద యువజన సేవా సంస్థలతోనూ మొత్తం 74 దేశాలలో 34 ప్రాంతాలలో ఉన్న జాతీయ, స్థానిక యువజన సంఘాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుంది. 5 జాతీయ విజ్ఞాన సమితి సంఘాలు ఇప్పుడు తమకు అనుబంధంగా యువజనులను సమీకరించే నిమిత్త ఉపసంఘాలను నియమించాయి. పైగా, ఇందులో పెక్కు యువజన సంస్థల ప్రతినిధులు కూడా ఉన్నారు. విందుపయోగం నిమిత్తం ఎన్నో విద్యార్థిగోష్ఠులు ఏర్పాటు చేశారు. యువజన నాయకుల శిక్షణకు సమీకరణకు ప్రత్యేకమైన అవకాశాలు కల్పించబడ్డాయి. వీరికి కావలసిన శాస్త్రీయమైన సమాచారమంతా అందజేయడానికి కటిష్ఠమైన ఏర్పాట్లు జరిగాయి. దేశ విదేశాలలో ప్రయాణాలు సాగించడానికి యువజనులు ఎదుర్కోవలసిన సమస్యల పరిష్కారానికి కూడా గట్టి కృషి జరిగింది. విదేశాలలో చదువూ, విదేశాలలో సెలవులు, విదేశాలలో ప్రయాణాలు అనే మూడు విషయాలకు సంబంధించిన పుస్తకాలు ప్రచురించబడ్డాయి- యువజన నాయకులు విదేశాలలో ప్రయాణాలు చేయడానికి వీలుగా (ట్రావెలుగ్రాంట్లు) ధన సహాయం చేయబడింది.

★వారఫలములు★

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

18-11-1956 ఆదివారమునుంచి 24-11-56 శనివారము వరకు.

గ్రహగతి: వృషభములో కేతువు - కన్యలో గురుడు 19 వరకు శుక్రుడు- తులలో 20 నుంచి శుక్రుడు- వృశ్చికములో రవి, బుధ శని, రాహువులు- కుంభములో 21 వరకు కుజుడు- మీనంలో 22 నుంచి కుజుడు. వృషభ, మిధున, కర్కాటక, సింహములలో చంద్రుడుడు సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి ధననాశముతో అంతమవుతుంది. అనారోగ్యము, క్లేశము, ప్రమాదము, ఇనుమడించినదుఃఖము సంప్రాప్తమవుతవి. 21 వరకుకార్యజయము 22 నుంచి సంతాపము. ఇట్లున్నా సంతోషము ఎడతెగకుండాఉంటుంది- 21 వ తేదీ మంచిది. అశ్విని-ఆకస్మిక రాజసన్మానము- 18 బంధుదర్శనము. ధననిక్కచ్చి, 22 బంధుదర్శనము, ధనలాభము 23 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము- భరణి-యత్నీకృత కార్యసాధనము 19 ఇష్టమిత్రగోష్ఠి కామచింత 23 బంధుదర్శనము శాంత్యదర్శనము- ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము- కృత్తిక-నూతన కార్యనిర్మాణము-19 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ- 23 బంధుదర్శనము నాట్యదర్శనము 24 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పా.

ఈ వారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. కాని ఆరోగ్యము బాగుండదు. వ్యసనము, దండుగలు, భయాందోళనలు ఉంటవి. 19 వరకు సౌఖ్యము 20 నుంచి క్లేశము 21 వరకు ధననాశనము 22 నుంచి కార్యజయము. 23వ తేదీమంచిది. రోహిణి- వరిష్ఠితులు మారుట. 20 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 24బంధు దర్శనము ధనలాభము ఇష్ట మిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి-మృగశిర-నిజజన స్నేహం 20 బంధుదర్శనము అధికవ్యయము. 24 బంధుదర్శనము మరపు.

మిధునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా

ఈ వారమువ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు. ఆభరణప్రాప్తి యుండగలదు సౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని వ్యయం ఎడతెగకుండా ఉంటుంది. క్లేశము తప్పదు. 19 వరకు శుభప్రాప్తి 20 నుంచి త్రిగుణీకృత సౌఖ్యము. 21 వరకు ద్విగుణీకృత వ్యయము 22 నుంచి ధననాశము. 21 వ తేదీ మంచిది. ఆర్ద్ర - దుష్టవార్తాశ్రవణము 21 ఇష్టమిత్రగోష్ఠి నీచకార్యప్రీతి. పునర్వసు - అప్రియవార్తాశ్రవణము 21 బంధుదర్శనము సాధుజన సందర్శనము ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము.

కర్కాటకము:

పునర్వసు 4 పా, పుష్యమి,ఆశ్లేష.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. దరిద్రదశ, చిత్తచాంచల్యము, ఆపదహాని, అనేపీడలుంటవి. ఇట్లున్నా సుఖప్రదమైన కాలము. 19 వరకు ఇనుమడించిన సుఖము 20 నుంచి శుభము 21వరకు భీతి 22నుంచి వ్యయము. 18,19,23 తేదీలుమంచివి. పుష్యమి- రాజకీయ వ్యవహార ఆటంకము. 21 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ 22 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ. ఆశ్లేష- నూతన వ్యాపారప్రయత్నము. 18ఇష్టమిత్రగోష్ఠి ధనకార్య ప్రయత్నము 22 బంధుదర్శనము శుభ వార్తా ప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ వారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది. శుభప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము, కలహము, లోకులదృష్టి లోచులకనయగుట సంభవించగలవు. 19 వరకు అదృష్టము 20 నుంచి సుఖము 21 వరకు కలహ ప్రాబల్యము 22 నుంచి భీతి 18,19, తేదీలు మంచివి. మఘ-రాజకీయ వ్యవహారజయము 18 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన 22 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము 23 ఇష్టమిత్రగోష్ఠి శ్వేతవస్తులాభము. పుబ్బ-సజ్జన స్నేహం 19 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 23 బంధు దర్శనము వినోద క్రీడాసక్తి ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము. ఉత్తర-విచిత్ర కార్యదర్శనము 19 బంధుదర్శనము ధనలాభము 23 బంధు దర్శనము జ్యోతిష విద్యాప్రసంగము 24 ఇష్టమిత్రగోష్ఠి శుభవార్తలు వినుట.

కన్య:

ఉత్తర 2, 3,4 పా.
హస్త, చిత్త, 1, 2 పా.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సంపద్యోగము ఇనుమడించి యుంటుంది. సుఖప్రదమైన కాలము. కాని త్రిప్పట, కలహము సంభవించగలవు. వ్యయము విడువకుండా ఉంటుంది. 19 వరకు ఆరోగ్యము 20 నుంచి అదృష్టయోగము. 21 వరకు లాభము 22 నుంచి కలహ ప్రాబల్యము. 21,22 తేదీలు మంచివి. హస్త స్వప్రజ్ఞాకార్యాలోచన, 20 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 24 బంధు దర్శనము మానసోల్లాసము ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము. చిత్త - అకారణ కలహము 20 బంధు దర్శనము కృషి విషయమై ఆలోచన 24 బంధు దర్శనము నూతన స్త్రీసందర్శనము.

తుల:

చిత్త 3,4 పా, స్వాతి,
విశాఖ 1, 2 , 3 పా.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని కలహము, భీతి, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి- 19 వరకు ఐశ్వర్యము 20 నుంచి ఆరోగ్యము 21 వరకు కౌటిల్యము 22 నుంచి ద్విగుణీకృత లాభము 23,24 తేదీలుమంచివి- స్వాతి- కించిద్ధనలాభము- 21 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. విశాఖ-మనస్సుకు అధైర్యము 21 బంధుదర్శనము దపలత్వము ఇష్టమిత్రగోష్ఠి అప్రియ వార్తాశ్రవణము.

వృశ్చికం:

విశాఖ 4 వ పా, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది లాభప్రదమైన కాలము- కాని స్థానచలన లక్షణములు, నిర్బంధపరిస్థితి, ఆపద సూచనలు భయాందోళనలు ఉండగలవు- 19 వరకు సంతోషము 20 నుంచి ఐశ్వర్యము 21 వరకు శత్రుభీతి 22 నుంచి కుటిలతంత్రములు- 18,19తేదీలు మంచివి- అనూరాధ- క్రయ విక్రయ మూలక ధనలాభము, 21 బంధుదర్శనము కఠిన సంభాషణ 22ఇష్టమిత్రగోష్ఠి చంచల మనస్సు. జ్యేష్ఠ- మిత్ర జన వశకార్యానుకూల్యము- 18 ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి 22 బంధుదర్శనము దూర వార్తాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవివాద.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పా.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది- సంతోష ప్రదమైన కాలము- కాని శోకముకూడా ఉంటుంది- ఆరోగ్యము బాగుండదు- ధననష్టము, ఎడతెగని వ్యయము- హాని సంప్రాప్తమవుతవి. 19 వరకు అవమానము 20 నుంచి ద్విగుణీకృత సంతోషము- 21 వరకు లాభము 22 నుంచి శత్రుభీతి, 18, 19, 20, 21 తేదీలు మంచివి- మూల- ఆకస్మిక ధనలాభము; 18 బంధు దర్శనము ధన విషయమై ప్రయత్నము 22 బంధు దర్శనము యత్నీకృత కార్యసాధనము 23 ఇష్టమిత్రగోష్ఠి మృదుమధురపదార్థ భక్షణము. పూర్వాషాఢ-మిత్రజన సహాయము- 19 ఇష్టమిత్రగోష్ఠి అన్య సహాయాపేక్ష 23 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు- ఉత్తరాషాఢ- స్వాధికారాభివృద్ధి 19 బంధుదర్శనము ధనలాభము- 23 బంధుదర్శనము వర్తక జనస్నేహము 24 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం ధనిష్ఠ 1,2 పా.

ఈ వారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. లాభము ఇనుమడించి యుంటుంది- సంతాన శ్రేయస్సు సమకూరుతుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది- సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- కాని క్లేశము తప్పదు- 19 వరకు స్త్రీలాభము- 20 నుంచి అవమానము- 21 వరకు వ్యయము 22 నుంచి త్రిగుణీకృత లాభము- 21,22, 23 తేదీలు మంచివి- శ్రవణం- ప్రయత్నముతో కార్యాసాధనము- 20 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 24బంధు దర్శనము సంగీత సరసనల్లాపములు, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసౌఖ్యము. ధనిష్ఠ-వంచకులైన మిత్రులవల్ల మోసము, 20 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము- 24 బంధుదర్శనము నవీన కార్యప్రయత్నములు.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూర్వాభాద్ర 1, 2, 3 పా.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది- శత్రువులు నశించిపోతారు- కార్యములు జయప్రదముగా నెరవేరుతవి- కాని పూర్వవైరము, తాత్కాలిక విరోధమువల్ల రెండు విధములైన హానియుంటుంది- 19 వరకు భీతి 20 నుంచి స్త్రీలాభం 21 వరకు ఖేదము 22 నుంచి వ్యయం 23,24 తేదీలు మంచివి- శతభిషం- ఆత్మబంధు వైషమ్యము-21ఇష్టమిత్రగోష్ఠి అధికవ్యయము. పూర్వాభాద్ర- రాజకీయ వ్యవహారభీతి- 21 బంధుదర్శనము,కలనివచ్చినవనిచెడుట ఇష్టమిత్రగోష్ఠి అనవసర ప్రసంగములు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పా,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది- సుఖప్రదమైన కాలము, ఆరోగ్యం మేలుగా ఉంటుంది- కాని, కార్యవిఘ్నములు దరిద్రదశ, కుటుంబ అరిష్టము, సంతాపము సంప్రాప్తమవుతవి- 19వరకు క్లేశము 20నుంచి భీతి 21 వరకు ద్విగుణీకృత సంతాపము 22 నుంచి ఖేదము, 18, 19 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - ధనవిషయమై ప్రయత్నము- 21 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము- 22 ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. రేవతి, సజ్జన సహవాసము 18 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వార్తలను వినుట 22 బంధుదర్శనము సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు.

స్కెచ్:

గెస్‌పేపరు

కలవకొలను వివేకానందం

పరీక్షలు- మార్చి విప్రియల్ నెలలో అందరికి పరీక్షలు- ఇదివరలో కేవలం కుట్టివాళ్ళే పరీక్షలు ఇచ్చేవాళ్ళు- ఎక్కడైనాఅప్పుడప్పుడు ఆడపిల్లలు పరీక్షలకు వెళ్ళేవాళ్ళు- ఇప్పుడు వయోజన విద్యకు, స్త్రీలవిద్యకుప్రాధాన్యం ఇవ్వబడుతుంది- బాలురతో సమానముగా బాలికలకు మరి ఉన్నతపరీక్షలకు దదివేమాష్టర్లకు, సాయంశాలపు కళాశాలలలో చదివేపెద్దలకు అందరికీ పరీక్షలే.

ఇంట్లోఉంటే ఏదైనా పని బాధ్యతఉంటుంది కాబట్టి హాస్టల్‌లో ఉంటేనేగాని జీవితంబాగా సుఖమయంగా గడపలేమని కొందరి భావము- కొందరికి తల్లిదండ్రులు పొరుగూరిలోఉంటే హాస్టల్‌లో ఉండకతప్పదు. సరోజ, పంకజం యొక్క తల్లిదండ్రులు పొరుగూరిలో ఉండటంవల్ల వారుమహిళా కళాశాల హాస్టల్‌లోఉన్నారుకానివాళ్ళు చదవదలచుకొన్నవిషయం మహిళా కళాశాలలోలేదు- అందుకోసం వాళ్ళు కోఎజ్యూకేషన్ కళాశాలలోచేరారు. వాళ్ళ ఇద్దరి తండ్రులు గజిటెడ్ ఆఫీసర్లు- నవనాగరిక సాంప్రదాయాలలో పెరిగారు- ప్రపంచానికి, రెంటతిరిగే రౌడీలకు జంకే స్వభావంకాదు. రెండుకళాశాలల కార్యకలాపాలలో పాల్గొనే వారు. జీవితం సుఖంచటానికేగాని కష్టపడటానికికాదుఅనే ఉద్దేశం వాళ్ళిద్దరిది- కానివినోదముముఖ్యమా చదువుముఖ్యమా అనేవిషయం డిగ్రీ పరీక్ష ఒకనెలఉన్నదనేదాకా తెలియలేదు- ఇఖఒక్కసారి పుస్తకాలన్నీతిరగవేస్తే ఏమిఅర్థమవుతుంది- అర్థంకాకపోతే జ్ఞాపకం అవటం ఎలా.

అయినా అందరుచదివే పానవుతారా- ముఖ్యప్రశ్నలు ఏవో తెలుసుకొని అవిగట్టిగావదివి పానవుతారా, ఏలెక్చరర్ అయినా ముఖ్యప్రశ్నలు ఒకనెలరోజులు ముందుగా చెబుతారా. వారంరోజులముందర అయితేచెబుతారు- ఈవిధంగా ఆలోచిస్తూ వాళ్ళిద్దరూ తతిమ్మా మూడు పేపరాలు గడిపేశారు- బైటకాస్త ఇద్దరూ జోడుగా కండటంవలన ఎంతో నిర్భయంగా తిరిగినా క్లాసులో కొంచెంజాగ్రత్తగా మెలిగేవారు. అందువలన లెక్చరర్‌తో ఎక్కువ దనుపుకుండేదికాదు- దీనికిడివల్ల వాళ్ళహిస్టరీ లెక్చరర్ రెండుపేపర్లు ఇస్తున్నాడని తెలిసింది. కానిఆయనను అడగటం ఎట్లాగనేసందేహం వీరిని బాగాబాధించింది. జవాను ద్వారా ఆయనచిరునామా కనుక్కునేటప్పటికి నాలుగవవంతు పని జరిగిందనే అనుపించింది- ఇద్దరు చెరిఒకసారివెళ్ళి చెరిఒక పేపరుతెచ్చుకోవాలని నిశ్చయించుకున్నారు. ముందుప కజంవెళ్ళి తనపని పూర్తిచేసుకొనివచ్చింది. ఇఖనరోజినివంతు వచ్చింది.

సరోజిన వంతుప్రకారం సోమవారంవెళ్ళింది- హిస్టరీలెక్చరర్ వాళ్ళకాలేజిలో మూడుఏళ్ళనుంచి పనిచేస్తున్నాడు. అతను వివాహితుడో కాదో తెలుసుకోవలసిన అవసరం లేకపోయింది- ఆనాడు తనుప్రొద్దున్నే ఫలహారంచేసివెళ్ళింది. అతనిఇల్లు ఒకపెద్ద సిమెంటురోడ్డు మీదుగాఉంది. పెద్దబంగళా. మేడమీద ఒకగదిమాత్రంఉంది. గేటు నంబరుచూసి అదేఇల్లని తెలుసుకోగలిగింది- గేటు మూసిఉంది అందుకోసం ఏమనిపిలువాలో తెలియక తికమకపడింది- ఇల్లుబస్సుస్టాండుకి ఎదురుగాఉంది- కొంచెంసేపుఅక్కడ బస్సుకోసం ఎదురుచూచే దానిలా నిలుచుంది. ఇంటికి ముందుభాగం వసారాలో ఎవరో హడావిడిగా తిరుగుచున్నారు- మెట్రిక్‌లేషన్ పరీక్షార్థులులాఉన్నారు అనుకుంది సరోజిని- తొమ్మిదిన్నరకాగానే అందరు జీపుకారుమీద వెళ్ళిపోయారు- గేటుబార్లగా తెరచిఉంది లెక్చరరుగారు వరాండాలోకివచ్చారు. తను ధైర్యంగేసి ఎదురుగావెళ్ళి నమస్కారంచేసింది- వరాండాలో కుర్చీలుఉన్నవి.

''హలో మిస్ సరోజా రాఇలా కూర్చో'' అన్నాడుఅత

వాడేయ్యవ్యాపారరు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
హెలిఫోన్ నం. 4941
(గల్లాదు రేట్లు)
హైదరాబాద్, 17-11-1956
120 రేట్ల నల్లా ఒక్కంటికి

గొడ్డు బియ్యం	51-0-0	54-0-0
నాంబల్లి	53-0-0	56-0-0
నాంపల్లి	55-0-0	60-0-0
సాంబల్లి	67-0-0	72-0-0
మాకలు	39-0-0	44-0-0
వరంగల్ సాం॥	70-0-0	74-0-0
కందులు పెద్దవి	46-0-0	49-0-0
కందులు చిన్నవి		44-0-0
మినుములు	56-0-0	58-4-0
పెసలు	45-0-0	47-0-0
నెల్లం	52-8-0	44-0-0
తెల్లజొన్నలు	48-0-0	54-0-0
పచ్చజొన్నలు	39-0-0	42-0-0
మిరపకాయలు	120-0-0	210-0-0
పసుపు	58-0-0	70-0-0
పెసర్లు		49-0-0
ఉల్లిగడ్డ కొత్త	10-0-0	20-0-0
ఉల్లిగడ్డ పాత	15-0-0	25-0-0
చింతపండు కొత్త	50-0-0	65-0-0
యార్గానువ్వులు		101-0-0
తెల్లనువ్వులు	105-0-0	135-0-0
ఇలాయిచలుకచి॥ (సం॥ 1.8)		51-0-0
బోధన శనగపప్పు (సం॥ 1.8)		89-8-0
పెద్దకందిపప్పు		63-0-0
చిన్నకందిపప్పు	56-0-0	57-0-0
శనగపప్పు	51-0-0	60-0-0
ఎనరపప్పు		70-0-0
మినుపపప్పు	76-0-0	78-0-0
అంకపిండి		51-0-0
శనియాలు	56-4-0	63-12-0

12 రేట్ల మీదుగా

అల్లం	4-0-0	5-0-0
యాల్లగడ్డ	8-0-0	9-8-0
పలాకాసూరి		17-0-0
ఆలుగడ్డ		5-4-0

40 రేట్ల మీదుగా

నెయ్యి	120-0-0	130-0-0

ఈ ప్రకారము తమకు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన పక్షములు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)
సోమవారం, నవంబరు 19

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 జె. వా, 7-15 కార్యక్రమ వివరణ తె. సావిత్రి, 7-45 క-వా, 8-00 అన-వా, 8-15 హిం-వా, 8-30 గోవిందరావ్ దాత్తలే, 9-00 ప్రసార సమాప్తి.

మ- 12-30 సుగమ సంగీత్ (ఎ-రి), 12-50 మ-వా, 1-00 సారంగి (రి), 1-10 రాగసుధారస్ (రి) 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాతశాలలకు (హిందీ, ఉర్దూ), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 రామ్‌లక్ష్మీ సాయ్: భజన్, 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 కర్ణాటక సంగీత పాఠం, 6-00 జె. కృష్ణమాచార్యులు: గీతావళి, 6-15 ఘులామ్ మోయినుద్దీన్: సారంగి, 6-30 గాయనీమణి తిరువతికవులపాటు కవిత (ప్రసంగము), గీతావళి: జె. కృష్ణారావు, 7-00 తె-వా, 7-15 గాయనీమణి గీతావళి: జె. కృష్ణారావు 7-30 ద్వితీయ ప్రదర్శికలో గృహనిర్మాణము, 7-45 టి పార్థసారథి: వేణువు, 8-30 ది మీటింగ్ పాయింట్ సింఫోనియం (ఢిల్లీనుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గోవిందరావ్ దాత్తలే, 10-30 ప్రసార సమాప్తి.

20 నవంబర్ మంగళవారం

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ ఎస్. రామకృష్ణఅయ్యర్ 7-45 క, వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 టి. జి. రాజ్: తబ్లా, 8-45 సాజ్జన్ హుస్సేన్ బిస్మిల్: ఘుజల్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 తు మీ (రి), 12-50 మ-వా, 1-00 వయోలిన్ (రి), 1-10 గేయగుచ్ఛం (రి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాతశాలలకు (హిందీ, ఉర్దూ) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సాజ్జన్ హుస్సేన్ బిస్మిల్: ఘుజల్, 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 మరాఠీలో కార్యక్రమము, 6-30 గ్రామసీమ హైదరాబాద్‌లో పరివంట: మేలిరకపు చిత్రనాలు (ప్రసంగము), గీతావళి: సి. రామకృష్ణశర్మ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ గీతావళి: సి. రామకృష్ణశర్మ, 7-30 ప్రసంగము (హిందీ) 7-45 అర్ శాపత్ మిలా, 7-50 సుగమ్ సంగీత్ (ఎ రి), 8-00 మాణిక్ రావ్ రాయ్ చూర్‌కర్, 8-30 ఎస్. రామకృష్ణ అయ్యర్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రూపకము (ఉర్దూ), 10-00 మాణిక్ రావ్ రాయ్ చూర్‌కర్, 10-30 ప్రసార సమాప్తి.

విమర్శ సద్భావంతో కూడుకొని ఉండాలి

రచయితల గోష్ఠిలో
శ్రీ గోపీచంద్ వివరణ

హైదరాబాద్, నవంబర్ 17

తెలంగాణా రచయితల సంఘం హైదరాబాద్ హిందీ ప్రచార సంఘముల సంయుక్తాధ్వర్యాన 14వ తేదీ సాయంత్రం రెసిడెన్సీ రోడ్డులోని సంఘ కార్యాలయంలో విఖ్యాత రచయితలు శ్రీయుతులు త్రిపురనేని గోపీచంద్, బుచ్చిబాబు, బోయి భీమన్న గారలకు స్వాగతమివ్వబడింది. శ్రీ కాళోజీ నారాయణ రావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వేమూరి అంజనేయశర్మ గోష్ఠికి విచ్చేసిన అతిథులను స్వాగతం చెప్పారు. శ్రీ దాశరథి పై ముగ్గురు రచయితలను పరిచయం చేశారు. శ్రీ సి. నారాయణరెడ్డి వారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

ఈ సందర్భములో శ్రీగోపీచంద్ మాట్లాడుతూ ఇక్కడి సభ్యసమితి తమలో ఎక్కువగా సంభాషణం కలిగించిందని అన్నారు. 'మంచి మాటకు మహత్తరమైన శక్తి వున్నది. చెడు మాట మానవ హృదయంలోని కల్మషాన్ని వ్యక్తం చేస్తుంది. దాశరథి, నారాయణరెడ్డిగారలు ఆంధ్రీ సాహిత్యలో కొన్ని ఉత్కృష్టతలుగిస్తున్నారు. యువరచయితలను చూడుటకు వెళ్తున్నారు. లోకంలో నేడు మంచి మాటలు వినపడడంలేదు. విమర్శ సరంతో చెడు మాటలే వింటున్నాం. అయితే విమర్శ కూడదనడం కాదు. మనం మన భావం అవసరమో దాన్ని ఎత్తిచూపవలసిన బాధ్యత విమర్శకులపైనున్నది. సృజనాత్మక శక్తి కంటే విమర్శనా శక్తి కేయవలసిన పరిస్థితి [illegible] లాగా [illegible] మనస్సును [illegible] పెట్టడం విమర్శకునివి అనడం భావం. ఇంకకూ నేను చెప్పేదేమంటే దేశంలో సద్భావం చాలా అవసరం.' తమకు చేయబడిన సన్మానానికి కృతజ్ఞత చెప్పారు.

శ్రీ బుచ్చిబాబు ప్రసంగిస్తూ రచయితలందరి సమస్యలూ ఒకటే అన్నారు. మన గొడవలేమిటో కాళోజీ నారాయణరావుగారు వారి 'నా గొడవ'లో, గోపీచంద్‌గారు వారి 'ఆ నలుగురు జీవయాత్ర'లో చూపించారు. ఇటువంటి గోష్ఠులు జరిపి మన సమస్యలేమిటో చర్చించుకోవాలి. రచయితల కష్టసుఖాలు మన సమాజంలో చాలా మందికి తెలీవు. ఇతర దేశాలలో పరిస్థితి ఇలా లేదు ఈ పారిశ్రామిక ప్రభావ స్వామిక నాగరకతలో ఒక ఆకర్షణ పెట్టుకొని దానికి తగినట్లు జీవించాలంటే అందుకు స్తోమత కావాలి. సంప్రదాయం, రాజకీయాలు రచయితను లాంగదీస్తాయి. తన వ్యక్తిత్వాన్ని సమన్వయ పరచుకోవడం ఈ నాటి రచయితకు ప్రధానసమస్య మానవుని ఆలోచనలను, భావాలను వెల్లడి చేయడానికే భాష. జాతీయ వాదం, జాతీయ వాదం నేడు వుండ వలసినవి కావు. ప్రాంతీయ సంస్కృతిని జాతీయ సంస్కృతితో సమన్వయం చేసుకోవాలి. ప్రపంచ పౌర భావాన్ని దృఢంగా పెట్టుకొని రచన చెయ్యాలి. గద్య పద్య రచయితలనే భేదాలు మనకి రావు. ఆచార్య టి. యస్. ఇలియట్ 'ది విడియా ఆఫ్ ఎ క్రిస్టియన్ సొసైటీ' అనే గ్రంథంలో ప్రపంచ సంస్కృతి అనేది వుండదు. ఎందుచేతనంటే ఏదేశ పరిణతిపై నైనా మతం ఎక్కువ ప్రాబల్యాన్ని కలిగి వుంటుంది. మతాన్నిబట్టే సంస్కృతి ఏర్పడుతుందని చెప్పాడు- ఇది ఇలా వుంటే మరొకవైపు అంతర్జాతీయ భావ కావాలంటున్నారు. ఎన్ని భావాలున్నా అంతర్జాతీయ సంస్కృతిని, సహృద్భావాన్ని ఎలా సాధించగలం అన్నది రచయితలు బాగా ఆలోచించ వలసిన విషయం అన్నారు.

శ్రీ బోయి భీమన్నగారు తమ 'పదినభ' కావ్యంనుంచి కొన్ని ఖండికలు చదివారు-

అధ్యక్షులు శ్రీ కాళోజీ ప్రసంగిస్తూ ఆ మనుష్య పరిధానలుంటి) ఢిల్లీలో సాహిత్య సమావేశాలు జరిగినప్పుడు ప్రధానమంత్రి అయిన తరువాత రచయితకు వుండే ఆ ఉన్నత స్థానం నుంచి దిగజారి కామన అన్న భావాన్ని ప్రస్తావించి దానినిబట్టి రచయితకు గల పరిణతి ఏమిటో విడిచి చూపుతున్నారు. రసిక హృదయానికి ప్రాంతీయ భేదాలు లేవు- సత్యమంతా ఒకటే నని, అయితే పరిణతి ఒక అనకాన్ని స్పెషలైజ్ చేసి దాన్నే సత్యమని అంటుందని రోమారోలా అన్నాడు- అక్కడే చిక్కువస్తున్నదని అన్నారు.

సభకు విచ్చేసిన శ్రీ తల్లావఝుల శివశంకర స్వామి గారు మాట్లాడుతూ మానవుడంటే మంచి వాళ్ళే అన్నారు- మానవ హృదయంపై నాకు విశ్వాసం వుంది. అయితే పరిస్థితుల్ని బట్టి వారు చెడిపోవచ్చు. ముఖ్యం కాను కాగుపడి ఇతరులను కాగు చెయ్యాలి. కేవలం ఇతరులను కాగు చేయాలనే దృష్టిలోనే వుంటే కాను కాగుపడడం మరచిపోతాడు నాదృష్టిలో పరిభుత్వమే లేని దశ వొచ్చి ఎవరివని వారు శాంతంగా చేసుకొనే స్థితివస్తుందని నా భావం- రచయితలు ఏ ప్రాంతం వారనేది ముఖ్యం కాదు. వారు వ్రాసిన దానిలో గుణం చూడాలి. రచయితకు పెద్దపాత్రికేయుడూ కావడం, అనలు ఏమీ లేకుండా కాక మధ్యస్థంగా వుండాలని నా అభిప్రాయం గొప్ప పండితులై ఉండవచ్చు. కాని కవితాకావ్య వారివరిందకపోవచ్చు. ఏదయినా సాహిత్యం వల్ల లోక కల్యాణం సమకూరాలన్నారు.

కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది.

ఇండియా, పాకిస్తాన్ దేశాల సౌహార్ద లోపం

కరాచీ, నవంబర్ 17

మొదట ఇక్కడ పాకిస్థాన్ ప్రధాని శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ ఇండోనీషియా ప్రధాని శ్రీ అలీ శాస్త్రి మిశోజో ప్రధానికి గౌరవార్థము ఇచ్చిన విందు సందర్భాన మాట్లాడుతూ వస్తుతం మిత్రరాజ్యమనియూ కాబట్టి ఇండియాకు మాకు సుధ్ధ సౌహార్దలస్థానాన్ని పెంపొందించి మా ఉభయ దేశాలవారు సౌహార్దతతో మెలగడం కనుక వాటిపోయాను- అనంతరం శ్రీ శాస్త్రి మిశోజో ప్రసంగిస్తూ మీ సభ్యుల మధ్యగల సౌహార్దతను మీ ఇరుదేశాలవారు దేశ విధానాలు భిన్నంగా అంతరంగిక విషయాలను పరిష్కరించుకొనుటకు మీకు ఎంతో కాలం పట్టదు. అందుకు ఇరువురిలో సౌహార్దత పెంపొందాలని అన్నారు-

ఐరోపా పైప్‌లైన్ విధానం

రోటర్‌డాం, నవంబర్ 17

మూర్షీల్స్ నుండి కోలోగ్నె, రోటర్‌డాంకు, అంటువెర్పెనూనెను పంపించే విధంగా ఐరోపా పైప్‌లైన్ విధానాన్ని ఏర్పాటుచేసే పథకం కర్టరిశీలించ బడుతుందని "రాయల్ డచ్" పెట్రోలియం కంపెనీ డైరెక్టరు ఎస్. ఎ. సి. మూపిన్ నేడు డల్లడించారు.

[illegible] 15 భాగువారము [illegible] ఉలకు ఉస్మానియా మహిళా కళాశాల దర్బారుహాలులో ఘనమైన సభయను ప్రదర్శించ జరుగును. శ్రీకృష్ణదేవరాయలు: శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, అల్లసాని పెద్దన, శ్రీ శేషవత్రుల నరసింహశాస్త్రి: సంతతిమ్మన: శ్రీ వేటూరి ఆనంద మూర్తి, ధూర్జటికవి. శ్రీ పన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి, నాదయ్యగారి మల్లన. శ్రీ మేడిపల్లి లక్ష్మీకాంతకవి అయ్యలరాజు రామభద్రుడు: శ్రీ పల్లా దుర్గయ్య, పింగళి సూరన్నాయుడు: శ్రీ ఉప్పల పద్మనారాయణాచార్యులు, రామరాజ భూషణుడు: శ్రీ దివాకర్ల వేంకటావధాని, తెనాలి రామకృష్ణుడు: శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు, జి-ఏ- సుబ్రహ్మణ్యం తిమ్మరుసు.

గెస్ పేపరు

(4వ పేజీ తరువాయి)

కైన కళ్ళు, ఉంగరాల జుట్టు, తెల్లని ఛాంగ్రాకు సన్నని గ్లాస్కో మల్లు ధోవతి- అలా తనవైపు తీక్షణంగా చూస్తూ ఆమె చెయ్యిగట్టిగా పట్టుకున్నాడు- ఆనాడు సరోజిని రోజా రంగు చీరె కట్టుకుంది- ఆయన చెట్టు పట్టుకొని సరోజినిని మరీ దగ్గరగా లాగుకున్నాడు. అతని వేడినిశ్వాస ఆమె పాల మీగడలాంటి బుగ్గ మీద ఆడసాగింది జీవితంలో ఒక పురుషుని సాంగత్యం. అతను ఒక కాలేజీ లెక్చరర్- ఇక తేలికగా పరీక్ష పాసయినట్లే- అర్థ-డేత్రోపాల మీద అతని కౌగిట్లో నలిగిపోయింది. [illegible] సేపయిన తరువాత ఏమి ఎరుగనవాడిలాఎటో వెళ్ళిపోయాడు.

సరోజ నెమ్మదిగా పమిట సర్దుకుంటూ రేగిన జుట్టూ నలిగిన చీరె సరి చేసుకుంటూ పుస్తకాలు తీసికొని నెమ్మదిగా బయటకు వచ్చింది. వసారాలో ఎవరూ లేరు. రోడ్డు మీద మనుష్యులు యథా ప్రకారంగా వస్తూ పోతూ ఉన్నారు. బరువెక్కిన హృదయంతో గేటుదాటి వచ్చి రిక్షా ఎక్కి కాలేజీ హాస్టలేకువచ్చి దుస్తులు మార్చుకుంది. కొంచెం సేపయిన తరువాత ఎక్కడికో వెళ్ళివచ్చింది పంకజం- ఏదే సరోజా గెస్ పేపర్ అని అడిగితే పాపం సరోజిని ఏమి చెపుతుంది. ఏదీ గెస్ పేపర్.

సమితిలో చైనా సభ్యత్వం

భారత దేశ ప్రయత్న వైఫల్యం

న్యూయార్క్, నవం 17

సమితి సభ్యత్వ దేశంగా చైనా పరిశీలనకు రిపబ్లిక్‌ను చేర్చుటకై భారత దేశ ప్రయత్నం సమితి జనరల్ అసెంబ్లీ సమావేశములో ఫలించలేదు.

ఈ తీర్మానానికి వ్యతిరేకంగా 45 ఓట్లు, అనుకూలంగా 25 ఓట్లు వచ్చినవి. తొమ్మిదిమంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమలు

కేంద్రం ఇచ్చే సహాయాన్ని గూర్చి శ్రీ కె. సి. రెడ్డి వివరణ

హైదరాబాదు, నవం 17

ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో నౌకలకు వడికివచ్చే డీసెల్ ఇంజన్ల ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నెలకొల్పబడగలదని కేంద్ర ఉత్పత్తి మంత్రి కె. సి. రెడ్డి ఇక్కడ తెలిపాడు.

ఈ ఫ్యాక్టరీ ప్రభుత్వమే ఏర్పరచగలదు. దీని నిర్మాణ వ్యయం 5 కోట్లవరకు ఉండగలదు. విశాఖపట్టణంలో డ్రైడాక్ నిర్మాణానికికూడా ప్రభుత్వం నిర్ణయించినదని వీరు తెలిశారు. ఇదివరకే యూనైటెడ్ కింగ్‌డమ్ యొక్క ఓ సంస్థ సలహాపై నియమించ బడినదిక ఇక రెండు సంవత్సరాలలో పూర్తి చేయబడుతుంది. పేర్కొను విస్తృతం చేసే కార్యక్రమం కూడా ప్రభుత్వపరిశీలనలో ఉన్నది.

రాకుండడంలో కాని లేక విజయవాడలో గాని ఎరువుల ఫ్యాక్టరీ కొలకొల్పబడగలదని శ్రీ రెడ్డి వివరించారు. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏర్పరచబడే ఈ ఎరువుల ఫ్యాక్టరీలకు ఒక్కొక్కదానికి ఇరువది ఒక్క కోట్లు రూపాయలు కావాలి. ఇది ఒక కోటి 90 వేలటన్నుల నత్రజని ఎరువును ఉత్పత్తి చేయగలదు- క్రొత్త పరిశ్రమల తెరువడానికి రాష్ట్రాలకు కేంద్రం ఎప్పుడూ సహాయం చేయగలదు. సింగరేణి కాలరీస్ కు 9 కోట్లు, పారిగా టూల్స్‌కు ఒక కోటి కేంద్రం మంజూరు చేసినది

శ్రీ కె- సి- రెడ్డి వెంకటూరుకు వెళ్ళిపోయినాడు- తిరిగి రేపు హైదరాబాదుమీదుగా ఢిల్లీ వెళ్ళగలరు.

'మాక్ పార్లమెంటు' ప్రారంభం

హైదరాబాదు, నవం 17

బాదర్‌ఘాట్ కాలేజీలో రేపు 2 బిలలను హైదరాబాద్ జిల్లా కాలేజీల తెలుగు సంఘాలు సమష్టిగా 'మాక్ పార్లమెంటు' సమావేశ పరుస్తాయి-

40 శాతము వ్యవసాయఉత్పత్తుల హెచ్చుదల

రెండవ ప్రణాళికా కాలంలో మార్గాల అన్వేషణకు విద్వత్ గోష్ఠి

లక్నో, నవం 17

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయోత్పత్తుల నలుదిశలా హెచ్చుచేయడానికి మార్గాలు విద్వత్తులను అన్వేషించడానికి నవంబర్ 21 నుండి హైదరాబాద్‌లో జరుగు గోష్ఠిలోనూ అఖిల భారతీయ విద్వత్‌గోష్ఠి జరుగగలదు.

రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర్ణానంద ఈ విద్వత్‌గోష్ఠిని ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్లాన్ మంత్రి సి. బి. గుప్తా సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు ఈ విద్వత్‌గోష్ఠి కేంద్రికమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరుగగలదు. నవంబర్ 24 నాటి సమావేశంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రి ఎస్. కె. డే ప్రసంగిస్తారు.

వ్యవసాయానికై ప్రతి ఎకరం భూమికి స్థానిక ఎరువులు వచ్చి ఎరువులు వేయడమే కాక ఉత్తర భారతుల అనుసరించడానికి ఎక్కువశ్రద్ధ తీసుకొనబడవలెనని అన్నదే వ్యవసాయ ఉత్పత్తులు హెచ్చగలవని సూచింపబడుతున్నది.

సమావేశం

విద్యార్థి హిందీ కార్య నిర్వాహక సమితి

హైదరాబాదు, నవం 17

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల హిందీ భాషా సమితి రెండవ వార్షిక సమావేశపు కార్యక్రమాలకు సంఘం నవంబర్ 19వ తేదీన 4 గంటలకు మహిళా కళాశాలలో సమావేశమై సమితి కార్యనిర్వహణ విషయాలనుదర్శించి ఒక నివేదికను తయారుచేయ గలదని తెలుస్తున్నది.

కృష్ణదేవరాయ ఆంధ్రీ భాషా నిలయములో భారత పారిభాషా కాలక్షేపము 18-11-56 ఆదివారమునుండి ప్రతిరోజు రాత్రి గం. 8-30 నుండి గం. 11-0 వరకు శ్రీ భక్త ప్రచారక రాజశేఖరుని లక్ష్మీపతిరావు భాగవతులుగారిచే సరళంగా 15 రోజుల వరకు చెప్పబడును.

నిరీక్షించుడు

బిమల్ రాయ్ ప్రొడక్షన్సువారి
"పరివార్"
తారలు:- ఉషాకిరణ్, జైరాజ్, బిపిన్‌గుప్త, ఆగ, నబీతాచట్టర్జి, తదితరులు.
రషీద్ మెహతా అండ్ కో.
Cima

11 వ సంయుక్త వారము.
దేశాయ్ ఫిల్మ్స్ వారి
"ఆలమర"
నేడు 3 ఆటలు. 3-30, 6-30, 9-30 గం॥
క్రిష్ణ తాజ్ మహల్ రహత్
హైద్రాబాద్, మల్లేపల్లి. హైద్రాబాద్.
(Trupix) గిరిష్ చిత్రా రిలీజ్.

11 వ సంయుక్త వారము.
జోయా పిక్చర్స్ వారి
బాలమ్యాసమ్మ
రీగల్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥
(Cima) పూర్ణా రిలీజ్.

6 వ మహత్తర వారము
పిన్నవారి నుండి వృద్ధులవరకు మరల మరల చూచుచున్నటి
చిత్రము
గేవాకలర్‌లో నూతన ఆకర్షకమైన దృశ్యములలో నిండినవి
ఫిలిమ్‌స్థాన్ వారి
'దుర్గేశ్ నందిని'
(గేవాకలర్‌లో)

తా: నళినీజయవంత్- ప్రదీప్‌కుమార్- బీనారాయ్- అజిత్- నిగార్ సుల్తానా-
సంగీతము:- హేమంత్ కుమార్.
ఒకే వర్ణాయము:
అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
నేడు సా॥ 3-30, 6-30, 9-30 గం॥
ఫిల్మ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
Trupix

6 వ మహత్తర వారము
శ్రావ్యమైన సంగీతము, మనోహర నృత్యములలో నిండిన చిత్రమని జనులు కొనియాడుచున్నారు.
కె. అమర్‌నాథ్ ప్రొడక్షన్స్
'సంయా అందాజ్'

తా॥ కిషోరీ కుమార్, మీనాకుమారి, ప్రాణ్, జానీవాకర్
సంగీతము: బి. పి. నాయర్.
జమ్ ఉద్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్.
ప్యారడైజ్ సికింద్రాబాద్. మరియు ప్రభాత్ నిజామాబాద్.
(Trupix) నేడు సా॥ 3-30, 6-30, 9-30 గం॥. (మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.)

టెండరు నోటీసు

ఈ క్రింది మిషనరీ సామానులు కొనుటకు 1956 డిశెంబరు 10 వ తేదీ సా॥ 4-0 గం॥ లోపు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. సింగిల్ డెమ్మి సైజ్ జపాన్ వార్ ఫిడల్ సిలెండ్రికల్ ప్రింటింగ్ మిషన్ మంచి కండిషనులో పని చేయుచున్నది.
2. 18" పేపరు కటింగ్ మిషన్ మంచి కండిషనులో పని చేయుచున్నది.

టెండరు దారులు పై మిషనరీ సామానులను మా సెంట్రల్ ఆసోసియేషనుకు అనుబంధించిన నేతాజ్ పైన్‌లో పనిచేయు వేళలయందు తనిఖీచేసుకొనవచ్చును, మరియు రెండింటిని గాని లేక ఏ ఒకటికిగాని టెండరు చేయవచ్చును.

సెక్రెటరి

కుష్ఠు, బొల్లి
మేహపొడ, దద్దుర్లకు గ్యారంటీ చికిత్స
బి. వి. రెడ్డి అండ్ కో. రిజిష్టర్డ్ క్యాటలాగు
"భాస్కరాశ్రమము" సలహా ఉచితం.
హెడ్ ఆఫీసు: గోపాలపురం తా॥ గో॥ జిల్లా.
బ్రాంచి: గాంధీనగర్, బెజవాడ.



నవంబర్ 23 తేది శుక్రవారము నుండి విడుదల.

అశోక్‌కుమార్ & మీనాకుమారి.

ముఖర్జీవారి

"షత్‌రంజ్"

ప్రఖ్యాత నటవర్గములో నిండిన మహత్తర చిత్రము.

తా॥ జగదీష్‌సేఠి, యాకూబ్, విజయలక్ష్మి, రాజేంద్ర.

నిర్మాత దర్శకుడు:- జ్ఞాన్ ముఖర్జి

సంగీతము: సి. రామచంద్ర.

ఒకే పర్యాయము:

ప్యాలెస్ కమల్ ప్యారడైజ్

హైద్రాబాద్. హైద్రాబాద్. సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆదివారములు ప్యాలెస్ టాకీస్‌లో 4 ఆటలు:- మ॥ 12-30, 3-30, 6-30, 9-30 గం॥

సికింద్రాబాదు పిక్చర్ సర్క్యూట్ విడుదల.

ఈజిప్టు హంగెరి బాధితులకు 10 వేల రూపాయలు

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీచే

కొత్తఢిల్లీ, నవంబరు 17

ఇండియన్ రెడ్‌క్రాస్ నవంబరు 17 వారు జెనీవాలోని రెడ్‌క్రాస్ ఇంటర్ నేషనల్ కమిటికి హంగెరి ఈజిప్టులలోని బాధితులకు భారత దేశపు వాటాగా రు. 10 వేల ఖర్చు చేయగలసినదిగా కేబుల్ చేశారు.

ప్రతివారికి ముఖ్య అవసరమయిన

కవిరాజ్ ఎన్.ఎన్. సెన్ వారి

భాస్కరారిష్ట:- కడుపు, ఇలుబు రోగాలు పడేశము, పెన్యుమోనియా, మొదలగు వాటిని వెంటనే తగ్గించు దివ్యౌషధము అన్ని విధములైన గుండె బలహీనత మున్నగు వాటికి తగిన ఔషధము.

అమృతవల్లి కషాయం:- రక్త వృద్ధికి దివ్యౌషధము ఎనీమియా, బలహీనత, కాలినపుండు, కాట్లు మున్నగు చర్మవ్యాధుల నిర్మూలనకు పని చేయును. ఈ ఔషధము యొక్క ప్రతిబిందువు అధికరక్తము నుంచి ఆరోగ్యము నొసంగును.

కస్తూరి కల్ప రసాయనం:- గుండె బలహీనత లేక గుండె జబ్బులకు మరి ఏఇతరమైన గుండె వ్యాధులకు అమోఘముగా పనిచేసి వెంటనే జవాబు ఇచ్చును.

ప్రసూతి అరిష్ట:- గర్భిణీ స్త్రీలకు పసిబిడ్డ తల్లులకు మంచిబుద్ధులబుద్ధిని పోగొట్టి చెడువర్తనమును వినర్జించి మంచి ఆరోగ్యమును చేకూర్చునట్టి ఔషధము

కవిరాజ్ ఎన్.ఎన్. సెన్ & కో ప్రైవేట్ లిమిటెడ్

18/1 & 19 లోవర్ చిటాపూర్ రోడ్. కలకత్తా- 1

గ్రామ వార్తలు

పెదవంగర గ్రంథాలయము

పెదవంగర, నవంబరు 17

జనగామ తాలూకా పెదవంగర గ్రామంలో నవంబరు 10 వ తేదీన శ్రీఖరాంధ్ర గ్రంథాలయ 21 వార్షికోత్సవము గ్రంథాలయప్రాంగణమందు వి. సోమలక్ష్మీనరసయ్యగారి అధ్యక్షతన జరిగినది.

ఈగ్రంథాలయంలో గ్రంథముల సంఖ్య తెలుగు (420) హిందీ (50) ఇంగ్లీషు (30) వున్నవి. గతసంవత్సరంలో పుస్తకములు తీసుకపోయిన వారిసంఖ్య (1000) ఆగతుల సంఖ్య (2000) వుంటుంది. రెండు దినపత్రికలు, రెండువారపత్రికలు రెప్పించుచున్నారు. కార్యవర్గంలో మార్పేమి రాలేదు.

అధ్యక్షులు: శ్రీరాం అనంతయ్యగారు, ఉపాధ్యక్షులు: గోపు రామకిష్టయ్య, ప్రధానకార్యదర్శి వి. వెంకటమృత్యుంజయశర్మ, సహకార్యదర్శి: శ్రీరాం రాజమౌళి, శ్రీరాం భాస్కరయ్య, కోశాధ్యక్షులు: శ్రీరాం అప్పయ్య. సభ్యులు: కె ఇంద్రసేనారెడ్డి, వి. సోమలక్ష్మీనరసయ్య, యస్.నత్యనారాయణ, యస్.ప్రకాశరెడ్డి, వి జనార్దనశర్మ, జి భద్రయ్య, జి. సుదర్శనాచారిగారలు.

బాలల దినోత్సవము

జామాపురము, నవం 17

14 వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన సందర్భమున జామాపురము తా॥ సిరిసిల్ల స్థానిక పాఠశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులు పురజనులు కలిసి ఉదయం పండితుని పటముతో "కరణశ్రీ"గారి 'బాలవీరులు' అను గేయమును పాడుచు జవహర్‌లాల్ నెహ్రూ జిందాబాద్ అను నినాదములతో ఊరేగింపు జరిపిరి. అనంతరము వక్తృత్వోపాధ్యాయులు పరిహారోపన్యాసము మొదలగునవి జరిపిరి.

శ్రీ అబ్దుల్వాహిద్ గారి అధ్యక్షతన సమావేశమై ఉపాధ్యాయులు నెహ్రూగారి జీవిత విశేషములను వివరించిరి.

సాయం 4 గం॥ నుండి మద్రాస్ రేడియో కేంద్రమునుండి ప్రసారము చేయబడిన బాలల ప్రత్యేక కార్యక్రమమును వినిపించబడి, విద్యార్థులు వాని అనుకరించుటకు ప్రోత్సహింపబడినది. వి. అచ్యుతరావు కార్యదర్శిగారి కృతజ్ఞతా సమర్పణముతో కార్యక్రమము జయప్రదముగా ముగిసినది.

ప్రధాని జన్మదినోత్సవం

వనుపుల, నవం 17

మహబూబ్‌నగరంజిల్లా కల్వకుర్తి తాలూకాలో చేరిన వనుపుల గ్రామములో తేది 14 నవంబరు 1956 ఉదయము 6 గంటలకు గ్రామ ప్రజలు, విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు ప్రభాతఫేరి తీసిరి. 8 గంటలకు జండా వందనము జరిపి శ్రీ రామ్‌రావు పట్వారిగారి అధ్యక్షతన సమావేశమైరి- శ్రీనెహ్రూగారి జన్మదినోత్సవము, మరియు శిశుదినోత్సవమును గురించి సమావేశములో శ్రీ ప్ర. ఉ. కె. భీమ్‌రెడ్డి న. ఉ. శ్రీ కిషన్‌ప్రసాద్ శ్రీ పోస్టుమాస్టర్ రామ్‌చంద్రారెడ్డిగారు మరియు వి-ఎల్. డబ్ల్యు. గారలు ఉపన్యసించిరి. తరువాత గ్రామవాసులలో ఐక్యతను గురించి, మరియు పాఠశాల భవన నిర్మాణము చందా ప్రోగుచేయుట గురించి శ్రీ అధ్యక్షులవారు రామ్‌చంద్రారెడ్డి వి.ఎల్ డబ్ల్యు. పాఠశాల ఉపాధ్యాయులు ఉపన్యసించిరి. సమావేశములో గ్రామ ప్రముఖులు, మరియు ప్రజలుకలసి చందా ప్రోగుచేయుటకై ఒక సంఘమును ఏర్పాటుచేసుకొనిరి. రు. 2000 లు చందా వేసుకొనిరి. ఎగ్. ఇ. ఎన్. క్లాసుకుండి రు. 10 లు ఇవ్వబడినవి. వాటిలో పాఠశాలకు బహుమతులు, మరియు స్వల్పాహారవిందు చేయబడినది. మధ్యాహ్నము 4 గంటలకు పాఠశాల ఆటల పోటీలు మరియు ఉపన్యాసములు, గ్రామప్రజలు, బాలికాలు అడిన తదుపరి అధ్యక్షులవారిచే బహుమతులు పంచబడినవి.

సాయంత్రం శ్రీ సంధ్యాల కిష్టారెడ్డి శిశుదినోత్సవ సందర్భములో శ్రీ సత్యనారాయణ వ్రతముచేసి మొత్తం పాఠశాలకు, గ్రామ ప్రజలకు భోజనము చేయించిరి.

సహకార సప్తాహము

సిరిసిల్ల, నవం 17

సిరిసిల్లలో సహకార సప్తాహము నవంబర్ 8వ తేదీన సహకారశాఖ వందనములతో సిరిసిల్ల టౌన్ కార్యాలయములో ప్రారంభింపబడినది. ఈ దినమున సాయంకాలము 3 గంటల నుండి 4 గంటల వరకు బ్రహ్మాండమైన ఊరేగింపు జరుపబడెను. ఊరేగింపులో అన్ని సహకార సంస్థల సభ్యులు సహకార కార్యకర్తలు సహకారపెద్దలు గ్రామప్రజలు పాల్గొనినారు. సాయంకాలము 4.30 గంటలకు టౌన్ కార్యాలయ ఆవరణలో శ్రీ పి. యస్. పాండురంగారావు బి ఎస్ సి కమిషనర్ గారి అధ్యక్షతన బహిరంగసమావేశము జరిగినది. శ్రీనల్ల నర్సయ్యగారు, శ్రీ కె.భూమయ్య వకీలుగారు సహకారోద్యమ ఉద్దేశములను మరియు ప్రయోజనములనూర్చి ఉపన్యసించినారు. అధ్యక్షులవారు త్రేయోరాజ్యమును స్థాపించుటకై సహకారోద్యమమును అభ్యుదయముగా తీసుకొనిపోవుటకు యెల్లరు ప్రయత్నించవలయునని యు, సహకార సంస్థలన్నింటికి ప్రభుత్వసహాయము లభించునని తెలిపినారు- శ్రీ దస్తగిరి సహకార ఇన్స్పెక్టరుగారు సిరిసిల్ల తాలూకాలోగల సహకార సంస్థల కార్యకలాపాలను వివరముగా తెల్పినారు- శ్రీబుచ్చిరెడ్డిగారి కృతజ్ఞతాభివందనములతో మొదటి సమావేశము ముగిసినది- ఇదేవిధముగా 9వ తేదీ వరకు సప్తాహ కార్యక్రమములు విజయవంతముగా నిర్వహింపబడినవి-

శిశుసంక్షేమ దినోత్సవము

శంకరపల్లి, నవం 17

సమాజ విజ్ఞాన కేంద్రము పటన్‌చెరువుకలదిగల శంకరపల్లి గ్రామములో తే. 14-11-56 శ్రీ నెహ్రూజీ జన్మదినోత్సవ సందర్భమున శిశుసంక్షేమ దినోత్సవము బాలమండలి వార్షికోత్సవము జరుపబడినది. ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు మరియు స్థానిక గ్రామసేవక్ సహకారముతో బాలల పాఠశాలను మరియు బాలమండలినిఅలంకరించుకొన్నారు. మండలి బాలలు తయారుచేసిన వస్తువుల ప్రదర్శనముగూడా జరిపినారు. సాయంకాలము 3 గంటల నుండి విద్యార్థుల ఆటపోటీలు, 6 గం. లకు బహిరంగసభ, ఉపన్యాసములు జరిగినవి. ఇందులో గ్రామస్తులందరు పాల్గొన్నారు.

ఆటపోటీలలో నెగ్గినవారికిని, ఉపన్యసించిన విద్యార్థులకును, కార్యక్రమములలో ఎక్కువ శ్రద్ధవహించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులకు సమాజవిజ్ఞాన కేంద్రము తరపునుండి బహుమతులు పంచబడినవి.

నేడిక్కడ స్థానికయువకమండలి మరియు పటన్‌చెరువు సోషియల్ క్లబ్ వారు బ్యాడ్‌మింటన్ ప్రదర్శనఆట ఆడినారు. మొదటి రెండుఆటలలోను పరునగా శంకరపల్లి, పటన్ చెరువు వారు నెగ్గినారు. మూడవ (అంతిమ) ఆటను ఆడుటకు కావలసినంతకాలము తగినంతవెలుతురు లేనందువలన 18వ తేదీకిమార్చినారు

16 వ సంయుక్త వారము.

మోహన్ సేగల్ వారి

"స్వాధీన్ స్త్రీ"



లిబర్టి హైద్రాబాద్.

రాయల్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్- Trupix

5 వ సంయుక్త వారము.

సినీ ఆర్ట్స్ వారి

'సమందరి డాకు'

తా॥ నాదిరా, నాసర్, కమ్ కమ్, జానీవాకర్.

స్టేట్ టాకీస్ హైద్రాబాదు. జియ మల్లేపల్లి.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఫిలిమ్‌షో రిలీజ్.

20 వ వారము.

లేకె పహిలా- పహిలా- ప్యార్ అను పాట ప్రఖ్యాతి గాంచినది.

గురుదత్ వారి సి- ఐ- డి

తారలు:- దేవానంద్, షకీల, వహీదారెహమాన్,

ప్యాలెస్ హైద్రాబాదు.

నేడు 3-30, 6-30, 9-30 గం॥ చూడండి.

(విజయా రిలీజ్) (Trupix)

నవంబరు 19 సోమవారము నుండి 22 గురువారము వరకు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్

"రాజు-పేద"

[తెలుగు]

తా॥ లక్ష్మీరాజ్యం, ఎన్.టి. రామారావు, రేలంగి, గిరిజ.

అశోక్ హైద్రాబాద్. (Trupix)

MASTHANA DURBAR BATTI

AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA.

మస్తానా దర్బార్ బత్తి ఇం లో కొట్టులో కొన్నచో దీని సువాసన గంటలకొలది నిలచి కొన్ని మెళ్ళ వరకు దీని సువాసన పోవును.

మైసూర్ ఐ. అగర్‌బత్తి వర్క్స్ సికింద్రాబాద్.

ది. నిజాం సుగర్ ఫ్యాక్టరి లిమిటెడ్.

తూర్పు ఇండియాలో ప్రఖ్యాతి వహించి

సుగర్ ఫ్యాక్టరి

సుగర్ మరియు ఆల్కొహాల్

ప్రధాన కార్యాలయము,

ఆబిడ్ రోడ్ పోస్టుబాక్సు 109 కేబుల్స్ & గ్రామ్స్

ఫ్యాక్టరి సుగర్

షక్కర్ నగర్ ఫోన్. 4704 4937 4876 4996

మేనేజింగ్ ఏజంటకు ప్రతినిధులు.

ది. హాయిద్రాబాదు. కన్‌స్ట్రక్షన్ కంపెని.

CIMA.



పతిదినము ఒకటి 2.30 గం॥ సోమ 19 నుంచి గురువారము 22 నవంబరు 56.

"మాగోవి" (తెలుగు)

వాగయ్య,

జి. వరలక్ష్మి, రేలంగి.

కమల్ టాకీస్ (చాదర్‌ఘాట్)

నేటి రాత్రి నేటి రాత్రి

అమియ చక్రవర్తి "సీమ" వారి

తా॥ నూతన్- బాలరాజ్ సహని- ప్రతిమాదేవి- నూతన్.

సంగీతము:- శంకర్ జైకిషన్.

మినర్వా — సికింద్రాబాద్.

నేడు 3.30 గం॥ చూడండి.

(Trupix) జి. యఫ్. డి. రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అద్భుతమైన నటన, సాహసకృత్యములలో నిండిన మహత్తర చిత్రము

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి

"జయసింహ"

(తెలుగు)

తా॥ అంజలి, ఎన్. టి. రామారావు, రేలంగి, వహీదారెహమాన్.

నేడు సా॥ 3-30 గం॥ చూడండి.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

(Trupix) ఫ్రియా విడుదల.

6 వ మహత్తర వారము.

మంగళ గౌరీ వ్రత మహాత్మ్యమును చిత్రించు మహత్తర పౌరాణిక చిత్రము.

మహీ ప్రొడక్షన్స్‌వారి

"శ్రీ గౌరీమహాత్మ్యం"

(తెలుగు)

★ తారాగణం:- శ్రీరంజని, సూర్యకాంతం, రేలంగి, ఎన్. టి. రామారావు, సి.హెచ్.ఎస్. ఆర్. & ముక్కామల

సాగర్ హైద్రాబాదు. ప్యారమౌంటు సికింద్రాబాదు. శ్రీరాజరాజేశ్వరి వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-30 గం॥

Trupix (విజయా రిలీజ్)

నవంబరు 23 శుక్రవారము నుండి విడుదల

అద్భుతప్రేమగాథ తెరపైకి లేబడుచున్నది

సూపర్ ఫిలిమ్స్

'షిరీఫర్‌హాత్'

గేవాకలర్ నృత్యములతో

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, పి. కైలాస్, అమిత.

నిర్మాతదర్శకుడు:- అస్పిఇరాని. సంగీతము:- ఎస్. మోహిందర్.

ఒకే పర్యాయము: దిల్‌షాద్ ???

హైద్రాబాద్. సికింద్రాబాద్.

జూపిటర్ ఫిలిమ్స్ ఎగ్జిబిటర్ లిమిటెడ్ మెర్స్ రషీద్ మెహతా & కో సికింద్రాబాద్ వారిద్వారా విడుదల.

(Cima)

Edited, Printed & Published by N. Narothem Reddy M.A. at the Golkonda Publications Ltd. Hyedrabad